నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
గురువారం అక్టోబర్ 31 , 2024 www.navatelangana.com

వార్డుల్లో సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ రజిత శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డులో అవార్డు కౌన్సిలర్ దైద స్వప్న రవీందర్ తో కలిసి ఆమె వీధి వీధి తిరుగుతూ అ వార్డులో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో తాగునీరు, వీధిలైట్లు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సామాజిక, ఆర్థిక, విద్యా వైద్య, రాజకీయ, కుల కుటుంబ సమగ్ర సర్వేను త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి విజేందర్‌రెడ్డి, ఎంపీడీఓ బాలరాజు రెడ్డిలు అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వేపై ఎనిమినేటర్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కుల సమగ్ర సర్వే కార్యక్రమాన్ని ఇంటింటికి తిరిగి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సంతోష్, ఏపీఎం శ్రీనివాస్, ఏపీఓ రామచంద్రనాయక్, ఎమ్మెస్ ఓ వేణు ,ఏపీవో సివిఎస్ రావు, సూపర్వైజర్లు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.





తెలంగాణ ప్రభుత్వం
సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే
(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)

- నాడు ఒక్కరోజు.. నేడు 15 రోజులు ప్రభుత్వ నిర్ణయం
- 54 అంశాలతో ఫార్మాట్ 75 ప్రశ్నలు
- విద్య, ఉపాధిలో లబ్దిపొందిన రిజర్వేషన్లపై ఆరా..
- సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేగా నామకరణం
- నల్లగొండ జిల్లాలో మండలాలు 33 గ్రామపంచాయతీలు 868
- 2011 జనాభా లెక్కల ప్రకారం 401728 కుటుంబాలుకు సర్వే

రేపటి నుండి నల్లగొండలో...

సమగ్ర కుటుంబ సర్వే

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నవంబర్ నుంచి రాష్ట్రంలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆస్తుల నుంచి మొదలుకుని అప్పుల వరకూ, తినే తిండి దగ్గర నుంచి వాడే వాహనాల దాకా, వ్యక్తులు అనుభవించే పదవులు , హోదాల వరకూ రిజర్వేషన్ల ద్వారా విద్య ఉపాధి అవకాశాలలో లబ్దిపొందిన తీరు, కులవృత్తి, అన్నింటినీ సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పౌరుల ఆరోగ్య సమస్యలు, వారికున్న సాధారణ, దీర్ఘకాలిక వ్యాధులను సైతం అందులో విధిగా పొందుపరచాలని సూచించింది. ఆ మేరకు మొత్తం 54 అంశాలతో 75 ప్రశ్నలతో 'సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణనను సర్కార్ చేపట్టబోతోంది. సంబంధిత ఫార్మాట్‌ను రాష్ట్ర ప్రణాళికా శాఖ రూపొందించింది . దీనిపై ఒకరోజు శిక్షణ కూడా ఇస్తున్నారు. మొత్తం 75 ప్రశ్నలతో కూడిన ఏడు పేజీలను నమూనాగా ప్రచురించింది. ఈ ఫార్మాట్‌లో ఆస్తులతోపాటు రిజర్వేషన్ల ద్వారా పొందిన ఉద్యోగాలు, పదవులు, ఇతర హోదాలను కూడా పొందుపరచాలని అధికారులకు దిశా నిర్దేశం చేసింది. తద్వారా పౌరులు, వారి కుటుంబాల సమగ్ర సమాచారాన్ని సేకరించాలని ఆదేశించింది. ఇంటి నెంబర్ల కోసం ప్రత్యేక కోడ్‌ను కేటాయించింది.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ..

నల్లగొండ జిల్లాలో నవంబర్ 1 నుంచి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించి బుధవారం జిల్లా వ్యాప్తంగా ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని సైతం నిర్వహించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 40 17 28 కుటుంబాలు

ప్రస్తుత నల్లగొండ జిల్లా జనాభా 16,18,416 ఉంది .నల్లగొండ జిల్లాలో 868 గ్రామపంచాయతీలో సర్వే నిర్వహించనున్నారు. సూర్యాపేట, భువనగిరి యాదాద్రి జిల్లాలో గణాంక అధికారులకు శిక్షణ నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నల్లగొండ సూర్యాపేట భువనగిరి యాదాద్రి జిల్లాలో 19 మున్సిపాలిటీలో 1761 గ్రామపంచాయతీలో సర్వే నిర్వహించనున్నారు.

నాడు ఒకరోజు నేడు 15 రోజులు

గత బీఆర్ఎస్ సర్కార్ 2014లో సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించిన సంగతి విదితమే. రాష్ట్రవ్యాప్తంగా ఒకే ఒక్కరోజులో ఆ సర్వేను పూర్తి చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన సర్వే వివరాలు బయటికి రాకపోవడంతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 15 రోజులపాటు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేయాలని నిర్ణయించింది. ఈ సర్వేలో సామాజిక, ఆర్థిక ,విద్య, ఉపాధి రాజకీయ, కుల సర్వే చేస్తున్నట్లు ప్రకటించింది. .

ఏ కులం జనాభా ఎంత? ఎవరెవరికి సంక్షేమ పథకాలు ఎంత అందాయి తేటతెల్లం!

సర్వే సందర్భంగా రాష్ట్రంలో ఏ కులం జనాభా ఎంత? ఎవరెవరికి సంక్షేమ పథకాలు ఎంత మేరకు అందాయి? అవి అందని వారి సంఖ్య ఎంత? తదితరాంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు నవంబర్ 1 నుంచి సర్వే చేపట్టాలని ప్రణాళికా శాఖను ఆదేశించింది. అందులో భాగంగా మొదటి విడతగా కుటుంబాల గుర్తింపు. చేసి ఆ కుటుంబాల వివరాల స్టిక్కర్లు ఆ ఇంటి గోడలపై ప్రదర్శిస్తారు.. మరో తేదీ కేటాయించి పూర్తి వివరాలను నమోదు చేస్తారు.

54 అంశాలతో ఫార్మాట్ 75 ప్రశ్నలు

సామాజిక ఆర్థిక విద్య ఉపాధి కుల సర్వే లో 54 అంశాలతో రూపొందించిన ఫార్మాట్లో 75 ప్రశ్నలు సమగ్ర ఇంటి కుటుంబ సర్వే ద్వారా కుటుంబ విరాలను నమోదు చేయనున్నారు. . ఈ క్రమంలో మొత్తం 54 ప్రశ్నలను ఫార్మాట్‌లో చేర్చగా, ఇందులో సగం వ్యక్తులు, కుటుంబాలకు సంబంధించినవి కాగా, మిగతావి వ్యక్తిగత వివరాలకు సంబంధించినవి ఉన్నాయి.

సర్వేలో భాగంగా మొదటి దశలో అధికారులు కుటుంబ సభ్యుల సంఖ్యను సేకరిస్తారు. ఆ తర్వాత కుటుంబ యజమాని, సభ్యులు, యజమానితో సంబంధం, జెండర్, మతం, కులం,సామాజిక వర్గం, ఉప కులం, కులానికి సంబంధించిన ఇతర పేర్లు, వయస్సు, మాతృభాష, ఆధార్ నెంబర్లను సేకరించనున్నారు. రెండో దశలో ఓటర్ ఐడీ కార్డు, వికలాంగులైతే సంబంధిత పూర్తి వివరాలు, వివాహమైందా? కాలేదా? పెండ్లి నాటికి వయస్సు, ఆరేండ్ల వయసులోపు పిల్లలను పాఠశాలలో చేర్చారా? లేదా? ఒకవేళ చేర్పితే వారి చదువు వివరాలు, మధ్యలో బడి మానేస్తే అందుకుగల కారణాలు మొదలగు అంశాలను సేకరిస్తారు. మూడో దశలో కుటుంబ సభ్యులు చేస్తున్న వృత్తి, ఉపాధి, ఉద్యోగం, రోజువారీ వేతనాలు, జీతభత్యాలు తదితర వివరాలను నమోదు చేసుకుంటారు. వీటితోపాటు కుటుంబ సభ్యులకున్న జబ్బులు, దీర్ఘకాలిక వ్యాధులు, వార్షికాదాయం, పన్ను చెల్లింపులు, బ్యాంకు ఖాతాలు తదితర అంశాలను సేకరిస్తారు. నాలుగో దశలో రిజర్వేషన్లకు సంబంధించిన విషయాలు, ఐదో దశలో భూమి, ధరణి పాస్‌బుక్కులు, భూమిపై తీసుకున్న రుణాల వివరాలను నమోదు చేసుకుంటారు. ఆరో దశలో ఒక్కో కుటుంబానికున్న పశుసంపద, గొర్రెలు, మేకలు, కోళ్లు, బాతులు, ఇతర పెంపుడు జంతువులు, పక్షుల గురించి నమోదు చేసుకుంటారు. ఇక చివరిదైన ఏడో దశలో కుటుంబ సభ్యుల స్థిరచరాస్తులు, ప్రభుత్వం నుంచి పొందిన ప్రయోజనాలు, నివాస గృహాలు, మరుగుదొడ్లు, ఇంటికి విద్యుత్ సదుపాయం లాంటి అంశాలపై వివరాలను సేకరిస్తారు.

ప్రతి 150 నుండి 175 కుటుంబాలకు ఒక అధికారి

2011 జనాభా లెక్కల ప్రకారం కుటుంబాలను సర్వే నిర్వహించి ప్రస్తుతం ఉన్న జనాభా ప్రకారం కుటుంబాల సంఖ్యను నమోదు చేసే విధంగా ప్రతి 150 కుటుంబాల నుండి 175 కుటుంబాల వరకు ఓ సర్వే గణకుడిని నియమిస్తారు. అలా పదిమంది అధికారులపై మరొక సూపర్‌వైజర్ అధికారి నియమిస్తున్నారు. అలా సర్వే నిర్వహించిన గణాంక అధికారికి పదివేల రూపాయలు ప్రభుత్వం నుంచి చెల్లించనున్నారు.. గణాంక అధికారులుగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను మినహాయించి పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఐకేపీ సిబ్బంది ఇతర శాఖల అధికారులను నియమిస్తున్నారు. ఆ ఒకసారి సర్వే పూర్తయ్యాక వివరాలు పక్కాగా సేకరించారా? లేదా? అనే దానిపై తనిఖీ చేయాలని అధికారులు యోచిస్తున్నారు.

ధాన్యం కొనుగోలులో ...

రైస్ మిల్లర్లు సహకరించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ధాన్యం కొనుగోలు, కష్టం మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) విషయంలో జిల్లా రైస్ మిల్లర్లు సహకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. బుధవారం ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లతో ధాన్యం సేకరణ, రైస్ మిల్లులకు కష్టం మిల్లింగ్ రైస్ కేటాయింపు, అదనపు మిల్లింగ్ చార్జీల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రస్తుత వానాకాలం ధాన్యం సేకరణలో రైస్ మిల్లర్లు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. రైస్ మిల్లులకు 10 శాతం బ్యాంకు గ్యారంటీతో సీఎంఆర్ కేటాయించడం జరుగుతుందని, ఒకవేళ ఎవరైనా మిల్లరు బకాయిలు ఉండి తదుపరి వాటిని చెల్లించినట్లయితే 20 శాతం బ్యాంకు గ్యారంటీతో సీఎంఆర్ ను కేటాయించడం జరుగుతుందని, గతంలో సీఎంఆర్ ఇచ్చి 25 శాతం జరిమానా తో చెల్లించి ఉన్నట్లయితే అలాంటి రైస్ మిల్లులకు 25 శాతం బ్యాంకు గ్యారంటీతో సీఎంఆర్ ను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పలువురు మిల్లర్లు మాట్లాడుతూ గతంలో మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని కోరగా, ఈ విషయాన్ని తక్షణమే రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ చెప్పారు. అనంతరం ఖరీఫ్, రబి సీజన్ సీఎంఆర్ పై సమీక్షించారు. గత ఖరీఫ్ సీఎంఆర్ 99 శాతాన్ని, రబి సీఎంఆర్ 75 శాతాన్ని పూర్తి చేయడం పట్ల ఆమె జిల్లా రైస్ మిల్లర్లను అభినందించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్, డీఆర్డీఓ శేఖర్ రెడ్డి, రైస్ మిల్లర్ల అధ్యక్ష, కార్యదర్శులు, రైస్ మిల్లర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.

కుటుంబ సర్వేలో ఎన్యుమరేటర్ల పాత్ర కీలకం

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలోఎన్యుమరేటర్ల పాత్ర కీలకమని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం నల్గొండ మున్సిపల్ సమావేశ మందిరంలో సమగ్ర కుటుంబ సర్వే పై ఎన్యుమరేటర్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. భవిష్యత్తులో సంక్షేమ పథకాలు, ప్రభుత్వ పాలసీల రూపకల్పనకు సమగ్ర కుటుంబ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అందువల్ల ఎన్యుమరేటర్లు సమగ్ర కుటుంబ సర్వేను ప్రత్యేక శ్రద్ధ వహించి చేయాలని, ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజుల్లో రైతు ఖాతాలో డబ్బులు జమ చేయాలి

ధాన్యం అమ్మిన రైతుల బ్యాంకు ఖాతాలలో రెండు రోజుల్లో డబ్బులు జమ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం నల్గొండ సమీపంలోని ఆర్జాల బావి, ఎస్ఎల్బీసీ బత్తాయి మార్కెట్ల వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యానికి ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, జిల్లా సహకార శాఖ అధికారి పత్యా నాయక్, పిఏసిఎస్ అధ్యక్షులు నాగరత్నం రాజు ఉన్నారు.



బొమ్మకంటి బిక్షమయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి
- మృతదేహంతో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-చండూరు

బొమ్మకంటి బిక్షమయ్య కుటుంబానికి రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ, సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో వాటర్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్న బొమ్మ కంటి బిక్షమయ్య (55) మంగళవారం స్థానిక మున్సిపల్ కేంద్రంలో గెట్ టు వాల్ సరిచేస్తున్న క్రమంలో గుంతలో పడి అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. బిక్షమయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ మృతదేహాన్ని బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట పెట్టి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో మృతి చెందిన బిక్షమయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిక్షమయ్య 30ఏండ్లుగా పనిచేస్తున్నాడని, అతని కుటుంబాన్ని ఆదుకోకపోతే ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. మున్సిపల్ కార్మికులు విధులకు హాజరుకాకుండా నిరసన తెలిపారు. అంతముందు మున్సిపల్ కార్యాలయం ఎదుట బిక్షమయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మండల కన్వీనర్ చెరిపోతుల ధనంజయ, చిట్టిమల్ల లింగయ్య, మొదల వెంకటేశం, బీఆర్టీయూ టౌన్ అధ్యక్షుడు చొప్పరి దశరథ, మున్సిపల్ కార్మికులు కత్తుల సైదులు, రామచంద్రం, నాగరాజు, రాము, గణేష్,వెంకటేష్, నరసింహ, కళమ్మ, అలివేలు, రవమ్మ, ముత్తమ్మ, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



కల్లు గీత కార్మికులకు రక్షణ కవచం కిట్ల పంపిణీ

- ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ-దేవరకొండ

కల్లుగీత కార్మికుల భద్రత ,ఆరోగ్యం క్షేమం కోసం కాటమయ్య రక్షణ కలచాలను పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే నేనా వత్ బాబు నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎక్సైజ్ శాఖ వారి ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికులకు రక్షణ కవచం కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరి క్షేమం గురించి ఆలోచిస్తుందన్నారు.గీత కార్మికులకు అవసరమైన సహాయం అందించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందన్నారు. చెట్లపై పనిచేస్తున్న కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా కాటమయ్య రక్షక కవచం కిట్లు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహ, మార్కెట్ కమిటీ చైర్మెన్ నాయిని జమున మాధవ రెడ్డి, సిరాజ్ ఖాన్, పల్లా నర్సింహ రెడ్డి, పున్న వేంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మెన్ జాల నర్సింహ రెడ్డి, డాక్టర్ వేణుధర్ రెడ్డి, కుక్కల గోవర్ధన్ రెడ్డి,మాజీ ఎంపీపీ జాని యాదవ్,మాజీ జెడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, దొంతినేని వెంకటేశ్వర్ రావు, సతీష్ రెడ్డి, ఎల్లయ్య యాదవ్,కృష్ణయ్య, తిపార్తి రూక్మా రెడ్డి, హన్మంతు వెంకటేష్ గౌడ్,శీరందాస్ కృష్ణయ్య,మాజి సర్పంచులు పాప నాయక్, దొండేటి మల్లా రెడ్డి,రాజు నాయక్,రంగయ్య గౌడ్,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పంపిణీచేశారు. నేరేడు గుమ్ము మండలానికి చెందిన లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ నాయిని జమున మాధవ రెడ్డి, సిరాజ్ ఖాన్ లోకాసాని కృష్ణయ్య,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడు, పాప నాయక్, పున్న వేంకటేశ్వర్లు, మారుపాకుల సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకిచ్చిన హామీలను అమలు చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఉసురు తీస్తుందని బీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిలువేరు ప్రభాకర్ విమర్శించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆచరణ సాధ్యం కానీ ఆరు గ్యారెంటీలు అంటూ మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. రైతు భరోసా, రుణమాఫీ అని ప్రగల్భాలు పలికి నేటికీ రుణమాఫీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీల అమలుకు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ధరలను అదుపు చేయడంలో మోడీ ప్రభుత్వం విఫలం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-చింతపల్లి



ధరలను అదుపు చేయడంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విఫమైందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేదలపై , భారాలు మోపుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని వింజమూరు గ్రామంలో జరిగిన గ్రామ శాఖ మహాసభలో ఆయన మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. ప్రపంచ మార్కెట్లో డీజిల్ పెట్రోల్ గ్యాస్ క్రూడాయిల్ ధరలు తగ్గిన భారతదేశంలో తగ్గించడం లేదన్నారు. ప్రపంచ మార్కెట్లో ఆయిల్ ధరలు తగ్గిన నేపథ్యంలో భారత దేశంలో కూడా తగ్గించాలని డిమాండ్ చేశారు. మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాల ఫలితంగా ప్రభుత్వ రంగ సంస్థలు మూతబడుతూ నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతుందన్నారు .మత రాజకీయాలతో పదేండ్ల కాలం మోడీ ప్రభుత్వం తమ పదం గడుపుకోవడం కోసం మతం పేరుతో కలిసి ఉన్న పేద ప్రజల మధ్యన చిచ్చుపెట్టి అధికారాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు.నల్లగొండ జిల్లాను సస్యశ్యామలము చేసే శ్రీశైలం సొరంగ మార్గం డిండి ఎత్తిపోతల పథకాలకుగత ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించకపోవడం వలన ప్రాజెక్టుల పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. ముఖ్యంగా సొరంగ మార్గం ఇంకా 10 కిలోమీటర్లు మిగిలే ఉన్నదని అలాగే ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం పనులు పూర్తి కాలేదన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువతో పాటు డిస్ట్రిబ్యూటర్లు లిఫ్టులు మరమ్మతులు చేసేందుకు, మూసీ ప్రాజెక్టులో పూడిక తీసి కుడి ఎడమ కాలువల రిపేరు ఆధుణీకరణకు రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని లేనిచో ప్రజల్ని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్, మండల కార్యదర్శి ఉడుగుండ్ల రాములు, గ్రామ కార్యదర్శి పోలే యాదయ్య, పెద్దయ్య, జంగయ్య, అమృత చారి, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో చోరీకి పాల్పడ్డ పదిమంది అరెస్ట్

- 15 లక్షలు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ రాజశేఖర్ రాజు



నవతెలంగాణ-మిర్యాలగూడ

యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నందు దొంగతనానికి పాల్పడిన పదిమందిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో వివరాలను వెల్లడించారు. దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలోని నిర్మాణంలో గల యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో కాంట్రాక్ట్ కంపెనీ బీహెచ్ఈఎల్ లో గత రెండేండ్లుగా దొంగతనానికి పాల్పడి పరారీలో ఉన్న ఉత్తర ప్రదేశ్ కు చెందిన రంజిత్ కుమార్ వర్మ ,అభయ్ ప్రతాప్ మౌర్య అను వ్యక్తులను స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసి పట్టుకున్నట్లు తెలిపారు. వారిని విచారించగా వైటీపీఎస్ ప్లాంట్ కు సంబంధించిన మరికొన్ని దొంగతనాలు వెలుగులోకి వచ్చాయి. ఇదే క్రమంలో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణ సంస్థ అయిన బీహెచ్ఈఎల్ కు చెందిన సబ్ - కాంట్రాక్ట్ కంపెనీ అయిన దుర్గా క్రేన్ సర్వీసెస్ వారు మరి కొన్ని అల్యూమినియం రోల్స్ కూడా దొంగతనానికి గురైనట్లు గుర్తించి ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో విచారణ జరపగా గతంలో దొంగతనానికి పాల్పడి అరెస్టు అయిన మిర్యాలగూడ పట్టణానికి చెందిన షేక్ మునీర్, దామరచర్ల మండలం ఇరికిగూడెంకు చెందిన ఆటో డ్రైవర్ కంబాల అశోక్, పట్టణానికి చెందిన షేక్ మహమూద్, షేక్ యాకూబ్ పాషాలతో పాటుగా ఇర్కిగూడెం గ్రామానికి చెందిన గోపిశెట్టి అజయ్, పసుపులేటి కోటేశ్వర్ రావు, సెక్యూరిటీ గార్డ్ పుల్లయ్య, షేక్ రజాక్, నర్సయ్యతను ఆ కేసులో నిందితులుగా గుర్తించి అరెస్టు చేశారు. వీరి వద్ద 15 లక్షలా 35వేలు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనపరుచుకున్నారు. సదరు వ్యక్తులు బీహెచ్ఈఎల్ యార్డ్ పరిసర ప్రాంతాలలో అన్ లోడ్ చేసిన స్టోర్ యార్డ్ నందు అల్యూమినియం వస్తువులను దొంగింలించి వాటిని హైడ్రాల ద్వారా తమ వాహనాల్లో లోడ్ చేసుకొని బయట సుమారు అల్యూమినియం రోల్ విలువ 6.5 లక్షలు ఉండగా దానిని వీరు దొంగిలించి బయట లక్ష రూపాయల చొప్పున పాత ఇనుం షాప్ వ్యాపారులైన హైదరాబాద్ కు చెందిన షేక్ శర్ఫుద్దీన్, ఖైరుద్దేన్, ముజీబ్, వహీద్ అలీలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ ముఠాను ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు తన పర్యవేక్షణలో, మిర్యాలగూడ రూరల్ సీఐ కె. వీరబాబు సీసీఎస్ సీఐ జితేందర్ రెడ్డి, సీసీఎస్ ఏఎస్ఐ అఫ్జల్ అలీ, హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన్ గిరి, పుష్ప గిరి, ఇమ్రాన్, వహీద్, లింగారెడ్డి నిందితులను పట్టుకున్నారు. కేసును చేదించిన పోలీసులను అభినందించారు.

మద్దతు ధర అందించడమే లక్ష్యం

- డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు



ఖరీఫ్ సీజన్‌లో వరి, పత్తి పంటలు సాగు చేసిన ప్రతి ఒక్క రైతుకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని డీసీసీబీ జిల్లా చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని మునుగోడు, పులిపలుపుల, గూడపూర్ ,ఊకొండి, కచలాపురం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు గ్రామాలలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది , పీఏసీఎస్ సిబ్బంది డైరెక్టర్ల తో పాటు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు ,మాజీ సర్పంచులు జాల వెంకన్న యాదవ్, గుర్జ రామచంద్రం, నడింపల్లి యాదగిరి, దోటి నారాయణ, రఫిక్, మేకల మల్లయ్య,దేవలోకం, జక్కల మహేష్ పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

నవతెలంగాణ-శాలిగౌరారం

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాన్య నాయక్ అన్నారు.బుధవారం శాలిగౌరారం మండలం స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించారు.మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యక్రమం లో సిబ్బందికి సలహాలు సూచనలు చేసారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ గార్లపాటి.జ్యోతి లక్ష్మి,మండల తహసిల్దార్ యాదగిరి,మండల విద్యాధికారి సైదులు,ఎంపీవో పద్మ తదితరులు పాలుగోన్నారు.

రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు తేజ విద్యాలయ విద్యార్థులు



నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు తేజ విద్యాలయ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఉస్తేల రమాదేవి సోమిరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని సిసిరెడ్డి పాఠశాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 14, అండర్17 బాల బాలికల విభాగంలో బాస్కెట్ బాల్ పోటీలు శనివారం జరిగాయి. ఈ పోటీలలో కొమరబండకు చెందిన తేజ విద్యాలయ విద్యార్థులు రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు (12) మంది ఎంపికయ్యారు. తదుపరి రాష్ట్రస్థాయి పోటీలు నవంబర్ 2 నుంచి 4వ తేదిలలో మహబూబాబాద్ లోని కేసముద్రంలో జరుగనున్నాయి. ఎంపికైన విద్యార్థులు అండర్ 14 లో హర్షవర్ధన్, భువనిష్, హర్ష సమద్, భాగ్య, నిత్య తనుశ్రీ లు కాగా అండర్ 17 నుండి శశిధర్ ధనుష్, క్స్ త్య రాగ్యాన, తపస్వి, జాహ్నవి లు రాష్ట స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు సౌజన్య , ఉదయ్ లను అభినందించారు.

వెలుగుల పండుగ దీపావళి

- ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి అని ప్రతిఇంట్లో సుఖసంతోషాలు నిండాలని దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరికీ మాజీమంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామన్నారు. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగని నరకాసుర వదతో దీపావళి పండుగ జరిగినట్లు మన తెలంగాణ లోనూ చీకట్లు తొలగి మళ్లీ అభివృద్ధితో వెల్లివిరియాలన్నారు. అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించి బంగారు తెలంగాణ సాధనలో నూతనోత్తేజంతో ముందడుగు వేయాలన్నారు. అలాగే బాణసంచా పేల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఒత్తిడి లేకుండా పని చేయాలి



- పెండింగ్ కేసుల పరిష్కారానికి సిబ్బంది ప్రణాళికతో పని చేయాలి
- జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు
- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

నవతెలంగాణ-సూర్యాపేట

అధికారులు విధుల నిర్వహణలో వత్తిడి లేకుండా అప్రమత్తంగా పని చేయాలని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. బుధవారం స్థానిక జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన నెలవారీ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వత్తిడి అధిగమించడానికి కొంత సమయం యోగా, మెడిటేషన్ లాంటివి చేయాలని సూచించారు. విధుల నిర్వహణతో పాటుగా ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కేసులు పెండింగ్ లేకుండా చూడాలని నాణ్యమైన దర్యాప్తు చేయాలని, పిర్యాదులపై త్వరగా స్పందించాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు. నేరాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా కార్డన్ అండ్ సెర్చ్‌లు, పటిష్టమైన పెట్రోలింగ్, పోలీస్ బీట్స్ నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. క్షేత్రస్థాయి పోలీసు విధులపై ఇన్స్పెక్టర్స్,డిఎస్పీ లు పర్యవేక్షన చేయాలని అన్నారు. సైబర్ మోసాల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యక్తిగత వివరాలు అపరిచితులకు తెలపవద్దని కోరారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సైబర్ నేరాలపై ప్రణాళికతో పని చేయాలన్నారు.సిబ్బంది పని వత్తిడి నుండి ఉపశమనం పొందడం కోసం ఈ సమీక్షలో భాగంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ మెడిటేషన్ సంస్థకు చెందిన మెడిటేషన్ మాస్టర్ శ్రీనివాస రాజు చే సిబ్బంది వత్తిడిని అధిగమించడం పై శిక్షణ నిర్వహించారు.అనంతరం పోలీసు వాహనాల నాణ్యతను పరిశీలించారు. వాహనాలు కండిషన్‌లో ఉండాలని తెలిపారు.

ప్రశంసా పత్రాలు అందజేత...

పోలీసు అమరవీరుల స్మారక కార్యక్రమాలలో భాగంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన పోలీసు స్మారక 2కే రన్‌లో పాల్గొని రన్‌లో ప్రతిభ చూపిన యువకులకు ఎస్పీ ప్రశంసా పత్రాలు అందించారు. మొదటి స్థానంలో ప్రతిభ జూనియర్ కాలేజ్‌కు చెందిన నవీన్ మొదటి స్థానం, 2వ స్తానంలో తరుణ్, 3వ స్థానం సతీశ్‌లతో పాటు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌లకు ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు.



ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు..

జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రజలందరికీ ఎస్పీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసిమెలిసి ఉత్సవాలని సంతోషంగా జరుపుకోవాలని కోరారు. టపాసులు పెల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలను గమనించాలన్నారు. ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దీపావళి క్రాకర్స్ అమ్మే దుకాణదారుడు ముందస్తుగా అధికారుల అనుమతి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, డిఎస్పీ శ్రీధర్ రెడ్డి, డిసిఆర్‌బి డిఎస్పీ మట్టయ్య, సైబర్ సెక్యూరిటీ డిఎస్పీ శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ నరసింహచారి, సర్కిల్ ఇన్స్పెక్టర్‌లు, ఎస్సైలు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ ఎగ్రిమెంట్ ఇవ్వాలి



- రైస్ మిల్లులోకి వచ్చిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలి
- జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలోని రైస్ మిల్లర్ల యాజమానులు త్వరగా ప్రభుత్వంతో బ్యాంక్ గ్యారంటీ అగ్రిమెంటు చేసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) పి.రాంబాబు అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిలర్ల యాజమానులతో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా విడుదల చేసిన జీఓ నెం.21, 27 ప్రకారం ఏలాంటి డీఫాల్ట్ లేని రైస్ మిల్లర్లు 10శాతం బ్యాంక్ గ్యారంటీ లేదా 25శాతం సెక్యూరీటి డిపాజిట్ చేయాలని సంబంధిత సివిల్ సప్లయ్ మేనేజర్ దగ్గర అగ్రిమెంట్ సంబంధించి పేపర్లు వున్నవని. వాటిని పూర్తి చేసి ఇవ్వాలని ఇంకా రైస్ మిల్లర్లకు ఎటువంటి బ్యాంక్‌కు సంబంధించిన సమస్యలు, సందేహాలు ఉంటే లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను సంప్రదించాలని సంబంధిత రైస్ మిల్లుల యాజమానులు ప్రస్తుతం వరి కోతలు చురుకుగా సాగుతున్నందు వలన ప్రతి రోజు మిల్లులకు వచ్చే వరి దాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లర్లు దిగుమతి చేసుకొని నిల్వ చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. రాంబాబు, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ ప్రసాద్, జిల్లా పౌర సరఫరాల అధికారి డి. రాజేశ్వర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ, ఎస్బిఐ రిజనల్ మేనేజర్, జిల్లాలోని రైస్ మిల్లర్ల యాజమానులు పాల్గొన్నారు.

దీపావళి వెలుగులు ప్రతిఇంటా నిండాలి

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి

దీపావళి వెలుగులు తెలంగాణలోని ప్రతి ఇంటా నిండాలని ఆకాంక్షిస్తూ దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరికీ తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామన్నారు. తెలంగాణ లోనూ చీకట్లు తొలగి మళ్లీ అభివృద్ధితో వెల్లివిరియాలన్నారు.అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి,చైతన్యాన్ని రగిలించి బంగారు తెలంగాణ సాధనలో నూతనోత్తేజంతో ముందడుగు వేయాలన్నారు. అలాగే బాణసంచా పేల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

'వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి'



నవతెలంగాణ-కోదాడటౌన్

విశ్రాంత ఉద్యోగులు సమస్యలకు దూరంగా ఉంటూ వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవన్‌లో అక్టోబర్ నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటో తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి.బొల్లు.రాంబాబు, అమృత రెడ్డి,రఘువర ప్రసాద్, విద్యాసాగర్, పొట్ట జగన్మోహన్‌రావు, భ్రమరాంబ, శోభ, లక్ష్మీ నరసయ్య, గడ్డం. నరసయ్య, బిక్షం పాల్గొన్నారు.

రామానుజన్ గణిత ఒలంపియాడ్‌లో సత్తా చాటిన జయ



నవతెలంగాణ-కోదాడరూరల్

రామానుజన్ గణిత అకాడమి రామచంద్రాపురం వారు నిర్వహించిన గణిత ఒలంపియాడ్లో జయ ఐఐటి ఒలంపియాడ్ పాఠశాల కోదాడ నుండి 25 మంది విద్యార్థులు రెండవ లెవెల్ కి అర్హత సాధించారని కరస్పాండెంట్ జయవేణుగోపాల్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 15వ తేదీన పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, తోడ్పడిన తమ ఉపాధ్యాయ బృందాన్ని కరస్పాండెంట్ జయవేణుగోపాల్ డైరెక్టర్లు జెల్లా పద్మ బింగి జ్యోతి , ప్రదానోపాద్యాయులు చిలువేరు వేణు అబినందించారు.

రోడ్డు ప్రమాదంలో ఎల్ఎచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు మృతి



నవతెలంగాణ-చివ్వెంల

రోడ్డు ప్రమాదంలో లంబాడా హక్కుల పోరాట సమితి(ఎల్ఎచ్‌పీఎస్) జిల్లా అధ్యక్షులు ధరావత్ నాగేందర్ మృతి చెందిన ఘటన గుంజలూరు స్టేజి సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై కనకరత్నం తెలిపిన వివరాల ప్రకారం.. నాగేందర్ సూర్యాపేట నుండి కోదాడకు తన మోటార్ సైకిల్ AP 24 AN 5328పై వెళ్తున్నాడు. మార్గమధ్యలో గుంజలూరు గ్రామ శివారులోని కోళ్ల ఫారం దగ్గరలోకి వెళ్ళేసరికీ వెనుక నుండి హైద్రాబాద్ వైపు నుండి విజయవాడ వైపుకు వెళ్తున్న TS 05 EK 4271 నెంబరు గల కారు వేగంగా వచ్చి మోటార్ సైకిల్ వెనుక నుండి ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన నాగేందర్ అక్కడిక్కడే మరణించారు. నాగేందర్ భార్య ధరవత్ విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతునికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు.

రిపోర్టర్‌పై హత్యాయత్నం కేసులో ఆరుగురు అరెస్టు



నవతెలంగాణ-పాలకీడు

మండలం పరిధిలోని జాన్ పహాడ్ గ్రామంలో ఈనెల 27న 6టీవీ రిపోర్టర్ వెచ్చా సందీప్‌పై జరిగిన దాడి కేసులో ఆరుగురిని అరెస్టు చేసి బుధవారం రిమాండ్‌కు పంపినట్లు హుజూర్ నగర్ సీఐ చరమందరాజు తెలిపారు. ఆయన తెలియజేసిన వివరాల ప్రకారం జాన్ పహాడ్ గ్రామానికి చెందిన జహంగీర్(27) A1 నిందితుడు, రత్నావత్ ఫణీంద్ర (సూర్యాపేట)A2, ఉబ్బనపల్లి సందీప్(28)(జాన్ పహాడ్) A3, షేక్ సైదులు(43)(జాన్‌పహాడ్) A4, బానోతు సైదులు(22)A5, షేక్ సలాముద్దీన్(24)A6లు స్నేహితులు. పాలకీడుకు చెందిన వెచ్చసందీప్ 6టీవీ రిపోర్టర్‌గా పనిచేస్తున్నాడు. జహంగీర్ మరియు వెచ్చ సందీప్ కొంతకాలం మంచి స్నేహితులుగానే ఉన్నారు. ఇటీవల జహంగీర్, వెచ్చ సందీప్ మధ్య ఏర్పడిన విభేదాలతో కక్ష పెంచుకొని ఈనెల 27వ జహంగీర్ వెచ్చా సందీప్‌పై దాడి చేసి విచక్షణ రహితంగా కత్తితో పొడిచి పరారయ్యాడు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆరుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో ఎస్ఐ లక్ష్మీనరసయ్య హుజూర్నగర్ ఏఎస్ఐ బలరామిరెడ్డి పాల్గొన్నారు.

ఎస్సైగా మహేశ్వర్ బాధ్యతలు స్వీకరణ



చివ్వెంల:మండల పోలీసుస్టేషన్ సబ్ ఇన్సపెక్టర్‌గా మహేశ్వర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేశ్వర్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై వెంకట్ రెడ్డి బదిలీపై వెళ్లారు.

సర్వేను విజయ వంతం చేయాలి: ఆర్డీఓ



నవతెలంగాణ-మునగాల

ఇంటింటా సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ సూచించారు. మంగళవారం మునగాల రైతువేదికలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్యుమరేటర్ మరియు సూపర్వైజర్లు నవంబర్ 1 నుండి 3 తారీకు వరకు ఇండ్ల జాబితాను తీసుకోవాలన్నారు. నవంబర్ 6వ తేదీ నుండి శిక్షణ పొందిన ఎన్మరేటర్లు ప్రతి ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించాలని చెప్పారు. ఏ ఒక్క నివాసగృహం కూడా మిస్ కాకుండా నూరు శాతం సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ రమేష్ సర్వేపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఏవో బుంగా రాజు, ఎంపీఓ శ్రీనివాస్, ఏపీఓ శైలజ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ నారపరాజు రామారావు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి



నవతెలంగాణ-మద్దిరాల

ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని ఐకేపీ కేంద్రాన్ని సందర్శించి ఈ సందర్భంగా ఆయన వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా, ఆడంబరంగా ఐకెపి కేంద్రాలు ప్రారంభించి పది రోజులు దాటుతున్నా.. నేటికీ కొనుగోలు ప్రారంభించకపోవడం సరికాదన్నారు. ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతాంగం ఐకెపి కేంద్రాల్లో ధాన్యం రాశులు పోసి కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఇటీవల అకస్మాత్తుగా కురుస్తున్న వర్షాల మూలంగా చేతికి వచ్చిన పంట కూడా రైతాంగానికి దక్కకుండా పోతుందని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17శాతం కంటే తక్కువ తేమ ఉంటే కొనుగోలు చేయాలని నిబంధన ఉన్నా.. 15, 16 శాతం తేమ ఉన్నప్పటికి ధాన్యం కొనుగోలు చేయక పోవడం సరికాదన్నారు. ఐకెపి కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి,పులుసు సత్యం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్ మండల నాయకులు పోలోజు సైదులు,వల్లపు మల్లయ్య ఉబ్బని వీరయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

ప్రజలపై భారం మోపితే చూస్తూ ఊరుకోం



- బీఆర్ఎస్ కోదాడ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్

నవతెలంగాణ-కోదాడటౌన్

ఎన్నికల్లో ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి గెలిచిన అనంతరం పాలన చేతకాక ప్రజలపై భారాన్ని మోపితే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఆ పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీ పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై 18,500 కోట్లు విద్యుత్ చార్జీల భారాన్ని మోపెందుకు సిద్ధమవగా చార్జీల పెంపునకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేసి విద్యుత్ భారాన్ని ఆపడంలో విజయం సాధించింది అన్నారు. చార్జీల పెంపుపై జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో తమ నేత కేటీఆర్ పాల్గొని చార్జీల పెంపును వ్యతిరేకించారని ఇది తెలంగాణ ప్రజల విజయమని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర నిరాశతో ఉన్నారని 6 గ్యారంటీ ల పేరుతో ప్రభుత్వం ప్రజలు అందరినీ మోసం చేసిందని ప్రజలకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల అధ్యక్షుడు నల్లా భూపాల్ రెడ్డి, చింతల నాగేశ్వరరావు, సంగిశెట్టి గోపాల్, కర్ల సుందర్ బాబు, షేక్ అలీమ్, దొంగరి శ్రీను, చలిగంటి వెంకట్, బొజ్జా గోపి, షేక్ అబ్బు, షేక్ ఆరీఫ్, గొర్రె రాజేష్, గంధం శ్రీను, సురేష్ జానీ, బుచ్చిబాబు, తిరుపతిరావు, మాదాల ఉపేందర్, మహీంద్ర యూత్ అధ్యక్షుడు లాజర్, బీపీయల్ జానీ, షేక్ నిస్సార్, సద్దామ్, బాదే రామారావు బెల్లంకొండ ఏడుకొండలు, జి. సైదులు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓంకార్ జీవితం భావితరాలకు ఆదర్శం

- ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న



నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మాజీ శాసనసభ్యులు ఎర్ర జెండా ముద్దుబిడ్డ ఏపూరు ఎర్ర సూర్యుడు ఎంసీపీఐయూ వ్యవస్థాపకులు అసెంబ్లీ టైగర్ అమరజీవి మద్దికాయల ఓంకార్ జీవితం భావితరాలకు ఆదర్శమని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న సూర్యాపేట జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ అన్నారు. బుదవారం మండలంలోని గట్టిగల్లు గ్రామంలో ఓంకార్ 16వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించి వారు మాట్లాడారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు ఎస్ మండలం ఏపూరి గ్రామంలో జన్మించిన ఓంకార్ చిన్నతనము నుండి కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితుడై ఎర్రజెండా చేత పట్టి దున్నేవానికి భూమి కావాలని భూస్వాములకు వ్యతిరేకంగా పేద ప్రజల కోసం నిలబడి నల్గొండ వరంగల్ ఖమ్మం కరీంనగర్ ప్రాంతాలలో పోరాటాలు నిర్వహించి పేద ప్రజల పక్షాన నిలబడిన గొప్ప మహానుభావుడు ఓంకార్ అని అన్నారు. నీతిగా నిజాయితీగా తాను బ్రతికి ఉన్నంతకాలం పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల కోసం నిజాయితీగా నిలబడ్డ కామ్రేడ్ ఓంకార్ అని వారి జీవితం భావితరాలకు ఆదర్శంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు మోరపాక ఉగ్రయ్య, బచ్చు కోటయ్య, వెంకటేశం, శ్రీ శ్రీరాములమ్మ జాని సాబ్ ,ఎల్లమ్మ, పూలమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్‌కు రెండు రోజులు సెలవు

నవతెలంగాణ-తిరుమలగిరి

నేటి నుంచి రెండ్రోజుల పాటూ వ్యవసాయ మార్కెట్‌కు సెలవులుగా మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ తెలిపారు. నేడు(గురువారం) దీపావళి పండుగ సందర్భంగా, రేపు(శుక్రవారం) అమావాస్య సందర్భంగా రెండు రోజులు మార్కెట్ యార్డుకు మరియు కార్యాలయానికి సెలవుగా ప్రకటించారు. ఈ సెలవురోజులలో మార్కెట్ గేటు తీయబడదని రైతులు గమనించి మార్కెట్‌కు ఎలాంటి సరుకులు తీసుకురాకూడదన్నారు. తిరిగి శనివారం ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే మార్కెట్ యార్డ్ లోనికి సరుకులను అనుమతించనున్నట్లు తెలిపారు.

12న నక్సల్‌బరి అమరుల సంస్మరణ సభ

- జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్ పిలుపు



నవతెలంగాణ-నాగారం

నవంబర్ 12న తిరుమలగిరిలో నిర్వహించనున్న నక్సల్‌బరి ఉద్యమ అమరవీరుల సంస్కరణ సభను జయప్రదం చేయాలని అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో కామ్రేడ్ యానాల వీరారెడ్డి స్థూపం వద్ద కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో మెరికలాంటి పోరాట యోధులు రాజ్యం చేతిలో చంపివేయబడ్డారని అన్నారు. నక్సల్‌బరి ఉద్యమ అమరవీరులను స్మరించుకుంటూ నవంబరు 01 నుండి 09 వరకు అమరవీరుల వారోత్సవాలను సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుపుకుంటున్నామని తెలిపారు. విప్లవ అమరుల ఆశయాల ఎర్రజెండా మనమంత ఎత్తిపట్టి ఈవ్యవస్థ మార్పుకై పోరాడుతామని ప్రతిజ్ఞ చేస్తూ అమరుల స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షులు సంపేట కాశయ్య, అరుణోదయ రాష్ట్ర నాయకుడు తడకమల్ల సంజీవ్, ఎస్‌డిఎల్‌సి నాయకులు జాజుల సామేల్, ఆకుల సుభాష్, బొమ్మగాని జానీ, ఈదుల పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక



- జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా భూపాల్ రెడ్డి, పాండునాయక్

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ గెజిటెడ్ అధికారులంతా ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం, సంఘ బలోపేతం కోసం పని చేయాలని టీజీఓ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యవర్గ ఎన్నికల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకునేందుకు ఐక్య కార్యచరణ ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలన్నారు. నూతన కమిటీ అందరిని కలుపుకొని పోతూ సంఘ పటిష్టతకు పాటుపడాలని సూచించారు. అనంతరం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులుగా భూపాల్ రేడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా కె. నాగేందర్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ బి. రమేష్, డి.మనోహర్, డి.స్వప్న, జగదీశ్వర్రెడ్డి, కార్యదర్శిగా బి పాండునాయక్, సహాయ కార్యదర్శిగా ఎస్.కే.జానిపాషా, చల్ల రాంబాబు, ఎ.పద్మావతి, కోశాధికారిగా ఎస్.రవికుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాలెంల యాదగిరి, పబ్లిసిటి సెక్రటరీగా జె.వెంకటేశ్వర్రావు, అఫీస్ సెక్రటరీగా జె.జగదీష్ కుమార్, కల్చరల్ సెక్రటరీగా చీకూరి కృష్ణ, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ సెక్రటరీగా దాసరి మల్సూర్, ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్గా దోమల ఉదయ్కుమార్లను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామకపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారులుగా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పరమేశ్వర్రెడ్డి, హైద్రాబాద్ జిల్లా బాద్యురాలు శిరీషలు వ్యవహరించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా కోశాధికారి ఉపేందర్రెడ్డి, భట్టు గోపి, మోహన్రావు, మూర్తి, ప్రేమ్కరణడ్డి పాల్గొన్నారు.

2న సీపీఐ(ఎం) మండల మహాసభ



నవతెలంగాణ-మద్దిరాల

నవంబర్ 2వ తేదీన మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల తృతీయ మహాసభను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ మహాసభల కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహాసభకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ మహాసభల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తులో పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పోలోజు సైదులు వల్లపు మల్లయ్య ఉబ్బని వీరయ్య పాల్గొన్నారు.

గిరిజన సమ్మేళనంను జయప్రదం చేయాలి

- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాలోతు బాలునాయక్, బూక్య పాండునాయక్



నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 5, 6వ తేదీలలో ఖమ్మంలో జరిగే తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాలోతు బాలునాయక్, భూక్య పాండునాయక్ కోరారు. బుధవారం స్థానికంగా జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో గిరిజనులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రతి జిల్లాలో ఐ టి డి ఏ.ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించి భారత రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్లో చేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బానోతు వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం నాయకులు తేజావత్ స్వామి నాయక్, బానోతు రాజు, బి శంబయ్య, లక్ష్మణ్, హరియా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
యాదాద్రి భువనగిరి
గురువారం | అక్టోబర్ 31, 2024 | www.navatelangana.com

లండన్‌లో బీఆర్.అంబేద్కర్ నివాసాన్ని సందర్శించిన బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లండన్ పర్యటనలో భాగంగా భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నివసించిన గృహాన్ని సందర్శించారు. అంబేద్కర్ తన బారిష్టర్ చదువుకొని లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ యూనివర్సిటీలో అభ్యసించిన సమయంలో తాను నివసించిన గృహంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.ఆ మహనీయుడి జీవిత చిత్రాలను చూశారు.అప్పట్లో అతడు రాసిన అక్షరాలను చూశారు.అక్కడి లైబ్రరీలో అంబేద్కర్ గురించి మరిన్ని విషయాలను ఈ సందర్శనలో తెలుసుకున్నారు.



కొనుగోలుకేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-బీబీనగర్

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని బుధవారం కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం పని తీరును పరిశీలించి రైతులతో మాట్లాడి కొనుగోలు కమిటీకి పలు సూచనలు, సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, తహసిల్దార్ శ్రీధర్, ఏపీఎం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



రాజపేటలో పశువులకు ఉచిత టీకాలు

నవతెలంగాణ-రాజపేట

పశు సంవర్ధక శాఖ, రాజపేట మండల పశువైద్య శాల ఆధ్వర్యంలో బుధవారం రాజపేట గ్రామంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు.ఉచితంగా గాలికుంటుంటే టీకాలు వేశారు.గేదెలు 25, పశువులు 97, వాటి దూడలు (నాలుగు నెలలు వయస్సు నుండి) పశువులకు గాలికుంటు వ్యాధి నివారణా టీకాలు వేశారు.ఈ కార్యక్రమములో మండల పశు వైద్యాధికారి డాక్టర్. యం. చంద్రారెడ్డి, జి.అశోక్, ఎస్.కిషన్, శ్రీకాంత్, రాజపేట పాలసొసైటీ చైర్మెన్ సందిల భాస్కర్, ఎర్రగోకుల జస్వంత్, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మెడలు వంచి విద్యుత్‌చార్జీలను పెంపును విరమింపజేశాం

నవతెలంగాణ-రాజపేట

రాష్ట్రంలోని పేద సామాన్య ప్రజలపై కరెంటు చార్జీల పేరుతో ఆర్థిక భారం మోపే కుట్రలు పండిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసి మెడలు వంచి ఆలోచన బీఆర్ఎస్ పార్టీకే దక్కిందని ఆ పార్టీ మండలఅధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు.బుధవారం మండలకేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం కూడలి వద్ద ఆ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్నా ..లేకపోయినా ప్రజల కోసం ప్రజల గురించి ఆలోచిస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలపై ఆర్థికభారం మోపే విధానాలను తీసుకొస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కుతంత్రాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూనే ఉంటామని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి నాయకత్వంలో ప్రజల కోసం నిరంతరం పాటుపడుతూనే ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో రాజపేట మండల మహిళాశాఖ అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, మాజీ జెడ్పీటీసీ చామకూర గోపాల్, యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్‌గౌడ్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, ఎస్సీసెల్ జిల్లా నాయకులు ఎర్రగోకుల జస్వంత్, పార్టీ మండల ప్రధానకార్యదర్శి భోగహరినాథ్, రామింద్ల నరేందర్, మొలుగు సోమలింగం, మండలసెక్రెటరీ జనరల్ సంధిలభాస్కర్‌గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు గుంటికృష్ణ, గుర్రం నర్సింహులు, మాజీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్యగౌడ్ పాల్గొన్నారు.

ఆలేరు అభివృద్ధి ప్రదాత బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-రాజపేట

విదేశీ పర్యటన విజయవంతంగా ముగించుకొని స్వదేశానికి తిరిగి వస్తున్న ఆలేర్ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు చెబుతూ స్వాగతం పలుకుతున్నట్లు కాంగ్రెస్ మండలనాయకులు మేడిశెట్టి సురేష్ తెలిపారు. బుధవారం ఆయన రాజపేటలో విలేకర్లతో మాట్లాడారు.లండన్‌లో ఎన్నారైలతో సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర అభివృద్ధికి ఆలేరు అభివృద్ధికి సహకరించాలని, ప్రజల ప్రభుత్వం ఆయన రేవంత్‌రెడ్డి పాలనకు తమ వంతు సహాయ సహకారాలు సూచనలు అందించాలని, ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే స్థాయిలో కోరిన ఏకైక వ్యక్తి బీర్ల ఐలయ్య అన్నారు.

తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులుగా పెంట బాలరాజు నేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులుగా యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన పెంట బాలరాజు నేతను రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ నియమించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలో ఉన్న పద్మశాలి చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించడం కోసం నిరంతరం కృషి చేస్తాన న్నారు.రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులుగా రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ ఆదేశాల మేరకు కమిటీ నిర్ణయం మేరకు ఎక్కడ ఎప్పుడైనా



తెలంగాణ చేనేత ఐక్యవేదిక నిర్వహించే సభలు సమావేశాలలో చురుకుగా పాల్గొంటానని అన్నారు.పద్మశాలి జాతి చేనేత కార్మికుల సంక్షేమం కోసం పాటుపడతానన్నారు. రాష్ట్రంలో పద్మశాలి కులంలో చాలా మంది నిరుద్యోగ యువతి యువకులు ఉన్నారని, వారికి ప్రభుత్వ, ప్రయివేట్ ఉద్యోగ ఉపాధి కల్పించే దిశగా ప్రయత్నిస్తానని తెలిపారు.తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర,జిల్లాకార్యవర్గ సభ్యులకు పేరుపేరున ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత


నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



కల్లుగీత కార్మికుడు అకాల మరణం సంఘానికి తీరనిలోటని కల్లుగీత సహకార సంఘం అధ్యక్షులు గుణిగంటి మల్లేశంగౌడ్ అన్నారు. బుధవారం కల్లుగీత సహకారసంఘం సభ్యుడు తంతరపల్లి నర్సింహాగౌడ్ కుటుంబ సభ్యులకు ఆ సంఘం అధ్యక్షులు గుణిగంటి మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో సంఘం నుండి రూ.5వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో చెరుకు అంజయ్య బండి యాదగిరి, నర్సింహాగౌడ్, బాలరాజు, మల్లేశం ,తండా వెంకటేశం, మక్తాల పోశయ్య, సత్యనారాయణ, వెంకటేశం, బసవయ్య కృష్ణయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బంగారు తాపడం పనులకు విరాళం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



శ్రీ లక్ష్మీనర్సింహస్వామి వారి దివ్య విమాన గోపురమునకు బంగారు తాపడం నిమిత్తం సిరిసిల్లకు చెందిన నెల్లుట్ల కనకయ్య వరలక్ష్మి దంపతులు రూ. 1,51,111 చెక్కును మంగళవారం ఈఓ భాస్కర్‌రావుకు అందచేశారు. ఈ సందర్భంగా ఈఓ వారికి అభినందనలు తెలిపారు. విమాన గోపురంకు బంగారుతాపడానికి అందరూ విరాళాలద్వారా సహకారం అందించాలన్నారు.

ఎన్యూమరేటర్లకు శిక్షణ

నవతెలంగాణ-రామన్నపేట



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోవు సామజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)పై ఎన్యూ మరేటర్లకు బుధవారం మండల పరిషత్ సమావేశ మందిర ంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాఘవరెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి భూక్యా యాకుబ్ నాయక్, మండల పంచాయతీ అధికారి రాహూఫ్‌అలీ, మండల విద్యాధికారి, మండల వ్యవసాయ అధికారి, సీడీపీఓ మాస్టర్ ట్రైనర్, వివిధ గ్రామాలపంచాయతీ కార్యదర్శులు, సూపర్వైజర్లు, రెవెన్యూ అధి కారులు,అంగన్వాడీటీచర్లు, వీఓఏలు,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

భువనగిరిలో బీఆర్ఎస్ సంబురాలు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలపై 18,500 కోట్ల భారం మోపకుండా పబ్లిక్ ఇయర్‌లో పాల్గొని విజయం సాధించినట్లు బిఆర్ఎస్ శ్రేణులు బుధవారం జిల్లాకేంద్రంలో బాణాసంచా కాల్చి విజయసంబురాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల,పట్టణ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు,ఉద్యమకారులు,బూత్ కమిటీల కన్వీనర్,కో కన్వీనర్లు, గ్రామశాఖ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసి పత్తిని కొనుగోలు చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

జిల్లావ్యాప్తంగా సీసీఐకేంద్రాలను ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు వెంటనే చేపట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం భువనగిరి మండలపరిధిలోని చీమలకొండూరు గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, శాఖ కార్యదర్శి బోడ ఆంజనేయులు, రైతులతో కలిసి నర్సింహ రైతుల ఇండ్లలో పత్తిని పరిశీలించారు.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ ఒక్కో రైతు ఎకరానికి రూ.40 నుంచి రూ.45 వేల పెట్టుబడి పెట్టి ప్రకృతి వైపరీత్యాలకు అడ్డుగా నిలిచి చేతికొచ్చిన పంటను అమ్ముకుందామంటే కొనుగోలుకేంద్రాలు లేక అప్పులు ఎక్కువై దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.అధికారులు జిల్లాలో 12 సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెబుతున్నా ఎక్కడ సీసీఐ



కేంద్రాలలో పత్తిని కొనేనాథుడే కరవయ్యాడని విమర్శించారు.చాలామంది రైతులు పెట్టిన పెట్టుబడి ఎల్లక అప్పుల పాలు అవుతున్నామని వడ్డీలు కట్టలేక పోతున్నామని వాపోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తగిన బాధ్యత తీసుకొని సీసీఐ కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి పత్తి నీ కొనుగోలు చేయాలని, మద్దతు ధర క్వింటాకు రూ.10వేలివ్వాలని కోరారు.మధ్య దళారుల ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేసినారు. పత్తి మిల్లులలో మధ్యదళారులు ు తీసుకుపోయిన పత్తిని కొనుగోలు చేస్తున్నారన్నారు. రైతులు తీసుకుపోయిన పత్తికి వివిధ కారణాలు చూపెట్టి రూ. 5000 లేదా రూ.5500 మాత్రమే కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్యసీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి బోడ ఆంజనేయులు, పార్టీ సభ్యులు రాగుల పోశయ్య, రాగుల కిష్టయ్య, గ్రామ రైతులు పల్లెర్ల బాలస్వామి, కర్రి బాలరాజు, వడ్డబోయిన సత్తయ్య, ఇక్కిరి సోమలు, మంగ శ్రీశైలం, డప్పు కిష్టయ్య, ఎక్కిరి పర్వతాలు, పసుల ఇన్ సెంట్, మంగసత్తయ్య, మాదానిప్రసాద్, మంగసాయిలు, కర్రి బాలయ్య, కర్రి శంకర్, పల్లెర్ల జమాల్, కావలి చంద్రయ్య, రాగుల వెంకటేశం పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-బీబీనగర్

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించినున్న సమగ్ర ఇంటింటి కుటుంబ(కులగణను) సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ హనుమంతరావు అధికారులకు సూచించారు. బుధవారం రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన శిక్షణా తరగతులు భాగంగా బీబీనగర్ మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, అంగన్వాడీ టీచర్స్‌కు,వీవోఏలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు.కుటుంబసర్వే ప్రధానోద్దేశం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ,కులగణన సమాచారాన్ని సేకరించడం ద్వారా భవిష్యత్‌లో ప్రభుత్వం చేపట్టబోయే వివిధ సంక్షేమపథకాలు వాటి ద్వారా అందించబద్దాయన్నారు.గ్రామాల్లో సమగ్రంగా ఖచ్చితమైన



సమాచారం సేకరించి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సర్వేలో తప్పిదాలు జరిగినచో నిర్వహించిన వారికి క్రమశిక్షణ చర్యలో భాగంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి,ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి,తహసీల్దార్ శ్రీధర్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా బాధ్యతలు తీసుకున్న వీరారెడ్డిని తన చాంబర్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎలగల రాజయ్య ఆధ్వర్యంలో డీఎస్ఓ, ఎస్ఓ సమక్షంలో శాలువాతో సన్మానించి యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకర్, రాష్ట్ర కార్యదర్శి రేపాకరమేష్ సమక్షంలో రేషన్‌డీలర్లు పడుతున్న ఇబ్బందులను ఐఎంజీ గోదాముల నుండి డీలర్లకు వచ్చే బియ్యం తక్కువతూకంతో రావడంతో డీలర్లు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు, ఇందుకు సానుకూలంగా స్పందించి డీలర్లకు తగు న్యాయం చేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్‌గౌడ్, కోశాధికారి ఉమాదర్శన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గోస్కొండ సంజీవరావు, సరస్వతి, నర్సిరెడ్డి, రాజపేట మండల అధ్యక్షులు పోచయ్య, భువనగిరి మండల ఉపాధ్యక్షులు మల్లేష్, ప్రధాన కార్యదర్శి కూరాకుల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు నిమ్మల రమేష్,డీలర్లు ఆకుల శ్రీనివాస్,ఎలుగల శివ,బాలునాయక్ పాల్గొన్నారు.

వరి, పత్తి కొనుగోలుకేంద్రాలను ప్రారంభించాలి

- రైతుసంఘం రాష్ట్రకమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

వరిధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని రైతుసంఘం రాష్ట్రకమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి డిమాండ్‌చేశారు. బుధవారం ఆ సంఘం మండలకమిటీ ఆధ్వర్యంలో కొనుగోలుకేంద్రాలను ప్రారంభించాలని స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు



ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని, మధ్య దళారులతో రైతులు నష్టపోకుండా చూడాలని తెలిపారు. సరైన సమయానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దీంతో మధ్య దళారులకు పంటలు అమ్మి రైతులు లక్షలాది రూపాయలు నష్టపోతున్నారని తెలిపారు. పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్‌చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు చీరిక సంజీవరెడ్డి, నాయకులు రాగీరు కిష్టయ్య, తడక మోహన్, పొట్ట శ్రీను, ఆకుల ధర్మయ్య, చీరిక అలివేలు, కొండె శ్రీశైలం, సప్పిడి రాఘవరెడ్డి, జక్కిడి గోపాల్‌రెడ్డి, ఆదిమూలం నందీశ్వర్, బోయ యాదయ్య, సత్తిరెడ్డి, నర్సింహా పాల్గొన్నారు.

ఉపకార వేతనాలను విడుదల చేయాలి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న విద్యార్థుల స్కాలర్ షిప్ లు,ఫీ జురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు డిమాండ్ చేశారు.బుధవారం పట్టణకేంద్రంలోని ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఫీజు దీక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రూ.8,000 కోట్ల పెండింగ్ ఉపకార వేతనాలు ఉన్నాయని తెలియజేశారు. గత ప్రభుత్వంలో విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిన అదే పద్ధతిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు.



విద్యార్థులు రోడ్లపైకి వచ్చి పోరాటాలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకుండా మౌనం ఎందుకు వహిస్తుందో తెలుపాలని కోరారు. స్కాలర్‌షిప్‌లు విద్యార్థుల హక్కు అని..ప్రభుత్వాల భిక్ష కాదని తెలిపారు.రాష్ట్రంలో విద్యార్థుల అకౌంట్‌లోకి టోకెన్ అమౌంట్‌గా విడుదల చేసిన రూ.1200 కోట్లను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని తెలిపారు.ప్రభుత్వం విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రంలో విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేస్తూ ప్రభుత్వంపై తిరుగుబాటును కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రయివేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యం జిల్లా అధ్యక్షుల సింగనబోయిన మల్లేశం, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నర్సింహ, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అన్నం పట్ల కృష్ణ, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు, పీఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, డీవైఎఫ్ఐ నాయకులు ఎండి సలీం, కళాశాల ప్రిన్సిపాల్ కొలను శ్రవణ్‌రెడ్డి, పరుశరామ్, యాకూబ్, దీక్షకు సంఘీభావం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఈర్లరాహుల్, సతీష్, చింటూ, జీవన్, రజిని, మమత, మాధవి ,సౌందర్య పాల్గొన్నారు.

'గ్రీన్‌గ్రోవ్'లో దీపావళి వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో బుధవారం దీపావళి వేడుకలను చిన్నారులు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో దీపాలను వెలిగించి, పూలను అలంకరించారు. లక్ష్మీదేవిని పూజించారు.ఆ పాఠశాల చైర్ పర్సన్ బండి వీణాఅనిల్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ దీపావళి పండుగ ప్రతిష్టను విద్యార్థులకు వివరించారు.



చెడుపై మంచి విజయాలకు గుర్తుగా అజ్ఞానం అనే చీకట్లను తొలగించి కష్టాలను రూపుమాపి అందరి జీవితాల్లో వెలుగులు పంచేలా ఈ దీపావళి కొనసాగాలని ఆకాంక్షించారు. అంతకుముందు పాఠశాల డైరెక్టర్ ఎస్.లక్ష్మీ జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిభాపూలే జాతీయ అవార్డు రావడం గర్వకారణం

- ప్రశాంతి స్కూల్ ప్రిన్సిపాల్ తోటకూర యాదయ్య

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరికి చెందిన సామాజిక కార్యకర్త కొడారి వెంకటేశ్‌కు మహాత్మా జ్యోతిబాపూలే జాతీయ అవార్డు రావడం యాదాద్రి భువనగిరి జిల్లాకే గర్వకారణమని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ ప్రిన్సిపాల్ తోటకూర యాదయ్య అన్నారు.బుధవారం పాఠశాల ప్రార్థనా సమయంలో జాతీయ అవార్డు గ్రహీత కొడారి వెంకటేష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ యాదయ్య మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా సమాజంలోని రుగ్మతల నివారణకు కృషి చేస్తున్న కొడారి వెంకటేష్‌కు భవిష్యత్‌లో మరెన్నో అవార్డులు, గుర్తింపులు రావాలని కోరారు. ముఖ్యంగా బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు, బాల్య వివాహాల నిర్మూలనకు, పిల్లలందరికీ నాణ్యమైన విద్య అందించడం కోసం వెంకటేష్ చేస్తున్న కృషి చాలా గొప్పదన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ సాయిప్రశాంతి విద్యానికేతన్ కరస్పాండెంట్ తోటకూర కృష్ణ, ఉపాధ్యాయులు రవీందర్, షఫీ, జోసఫ్, సురేందర్, కల్యాణి, భవ్య,మౌనిక, ప్రమీల,సరిత, కనకలక్ష్మీ, ఇంద్రయ్య విద్యార్థులు పాల్గొన్నారు.



కుటుంబసర్వే పై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-వలిగొండ




మండలంలో సమగ్ర ఇంటింట కుటుంబ సర్వేపై అవగాహన, శిక్షణా కార్యక్రమానికి బుధవారం ముఖ్య అతిథిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో చేయాల్సిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ,కుల సర్వేపై మాట్లాడి పలుఅంశాలపై నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జగన్నాధరావు, డి.జలందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,కేదార్‌ఈశ్వర్, భాస్కర్, వినోద్, శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడీటీచర్లు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- ప్రత్యేక అధికారి జ్యోతికుమార్

నవతెలంగాణ-బొమ్మలరామారం



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక,ఆర్థిక సర్వే ప్రక్రియలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ప్రత్యేకాధికారి పి.జ్యోతికుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సామాజిక,ఆర్థిక, విద్య, ఉపాధి,రాజకీయ, కులసమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై మండలస్థాయి మాస్టర్ ట్రైనర్లకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణా కార్యమంలో ఆయన మాట్లాడారు. శిక్షణ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు అన్ని అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే శిక్షణలోనే నివృత్తి చేసుకోవాలని తెలిపారు.శిక్షణలో నేర్చుకున్న విషయాలను మండలస్థాయిలో ఎన్యుమరేటర్లకు తెలియజేయాలని చెప్పారు.మండలలో సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ, కులసమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలన్నారు.సర్వే పారదర్శకంగా ఉండాలని, సర్వే విషయాలను గోప్యంగా ఉంచాలని, తప్పులు లేకుండా సర్వే పక్కాగా చేయాలన్నారు.ఏ ఒక్క విషయం లో పొరపాటు జరగకుండా అన్ని వివరాలు సేకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వి.రాజా త్రివిక్రమ్,తహసీల్దార్ శ్రీనివాసరావు,ఎంఈఓ డి.రోజారాణి,ఏఎస్ఓ శారద, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారుల,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వాత్సల్య కళాశాలలో స్వాగత దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని అనంతారం పరిధిలో గల వాత్సల్య ఇన్‌స్టిట్యూట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ ఫస్టియర్ విద్యార్థులకు స్వాగత వేడుకలను సీనియర్ విద్యార్థులు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్‌కుమార్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ ఇనిస్టిట్యూషన్స్ చైర్మెన్ మాట్లాడుతూ మా కళాశాల విద్యార్థులకు కోర్సు పూర్తయిన వెంటనే క్యాంపస్ ప్లేస్‌మెంట్,ప్రాంగణ ఎంపికలు ప్రతి సంవత్సరం జరుగుతాయని, ఏ ఒక్క విద్యార్థి



ఉద్యోగం సాధించలేదని నిరుత్సాహం ఉండదన్నారు. ప్రతి విద్యార్థికి ఉద్యోగకల్పనే తమ లక్ష్యమన్నారు.వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు వారి యొక్క లక్ష్యాన్ని ఎంచుకొని, దానిని సహకారం చేసే దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ సందర్భంగా వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రణాళికతో కూడిన విద్యను అందించడమే తమ సంస్థ ఉద్దేశమన్నారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువుర్ని అలరించాయి.ఈ కార్యక్రమంలో వాత్సల్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బి.వెంకట్‌రెడ్డి, అకాడమిక్ ఇన్‌చార్జి గొల్లెపల్లి సురేష్, ఇంజనీరింగ్ కళాశాల ఇన్‌చార్జి కక్కెర్ల రామకృష్ణ, గోగురి వెంకటేష్, సరుగు కరుణాకర్, బేతాళ నర్మద, గోధుమల ప్రతిభ, మధిర పరమేశ్వరి, రామాంజనేయులు, కొంక రేఖ, బత్తిని నర్మద,శృతి వాత్సల్య ఫార్మసీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ సురేందర్‌రెడ్డి,అసిస్టెంట్ ప్రొఫెసర్ సునీల్,నాన్ టీచింగ్ స్టాఫ్ స్వాపిక, కావ్య, కల్పన, గోపాలకృష్ణ, శంకర్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న భేటీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో బుధవారం ఉమ్మడి నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టా బద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న భేటీ అయ్యారు. ఈడబ్ల్యూఎస్ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తీరని అన్యాయం జరుగు తుందని, ముఖ్యమంత్రికి తీన్మార్ మల్లన్న వివరించారు.దానితో పాటు కులగణనపై ఏ విధంగా ముందుకెళ్తే బాగుంటుందని సీఎంతో చర్చించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారులు,ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) వలిగొండ మండల కార్యదర్శిగా స్వామి

నవతెలంగాణ-వలిగొండ

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా సిరపంగి స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మంగళవారం దేవిశ్రీ గార్డెన్‌లో మండల మహాసభ జరిగింది. 21 మందితో ఆ పార్టీ మండల కమిటీ ఎన్నిక ప్రకటించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య తెలిపారు. మండల కార్యదర్శిగా సిర్పంగి స్వామి తిరిగి రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని, అదేవిధంగా 7 మందిని మండల కార్యదర్శివర్గ సభ్యులుగా ఎన్నుకున్నామన్నారు.మండల కార్యదర్శివర్గ సభ్యులుగా సిర్పంగి స్వామి, మద్దెల రాజయ్య,తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్, వాకిటి వెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి లు ఎన్నికవ్వగాలి మండల కమిటీ సభ్యులుగా కల్యారి రామచంద్రర్,గణపతి రెడ్డి,గాజుల ఆంజనేయులు,మొగిలిపాక గోపాల్,కొండే కిష్టయ్య,కర్ణ కంటి యాదయ్య,కలుకూరి ముత్యాలు,బుగ్గ చంద్రమౌళి, కవిడే సురేష్,దుబ్బ లింగం, భీమనబోయిన జంగయ్య,సిర్పంగి నిర్మల, భూమి మాదవి,బూడిద మణెమ్మ లు ఎన్నికయారన్నారు.నూతన మండల కార్యదర్శిగా సిర్పంగి స్వామి మాట్లాడుతూ మండలవ్యాప్తంగా 37 గ్రామపంచాయతీల్లో సిపిఎం పార్టీని విస్తరించేందుకు నిరంతరం కృషి చేస్తానని మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక ప్రజా సమస్యల పరిష్కారం కోసం చెర్క జగన్నాథం, వేముల మహేందర్‌లతో కలిసి పని చేస్తామన్నారు.మండలకేంద్రంలో ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ సెంటర్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని, త్రిపుల్ ఆర్ గౌరెల్లి భద్రాచలం రోడ్డులో భూములు కోల్పోతున్న నిర్వాసిత రైతులకు ప్రభుత్వం బహిరంగమార్కెట్ ధర ప్రకారం మూడురెట్ల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.వలిగొండ,వేములకొండ, వేలువర్తి,వర్కట్‌పల్లి గ్రామాల్లో ఉన్న పీహెచ్‌సీలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. రెడ్లరేపాక, పులిగిల్ల, ఆరూరుగ్రామాల్లో పల్లె దవఖానాలకు నూతన భవనాలను నిర్మించాలని, వెలువర్తి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి గేజిట్ హోదా కల్పించాలని కోరారు.బీబీనగర్‌లో కొనసాగుతున్న గురుకుల పాఠశాలలను వలిగొండకు మార్చాలని పలు తీర్మానాలను మహాసభలో ప్రకటించారు.



టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-పెద్దవూర

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీని బుధవారం ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా మండలంలోని తుంగతుర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామావత్ కృష్ణను ప్రధాన కార్యదర్శిగా పినవూర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోలి కృష్ణ, ఉపాధ్యక్షులుగా పెద్దవూర ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు బ్యూల,నాగార్జున సాగర్ హిల్ కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వెంకన్న, కోశాధికారి కారిగా జెడ్పి హెచ్ఎస్ చలకుర్తి ఉపాధ్యాయురాలు శ్రీదేవి ని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.

నరసింహారావు సేవలు అభినందనీయం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి మండల ప్రజలకు బాధ్యతతో విధులు నిర్వహించి పదవి విరమణ పొందినటువంటి ఎంపీ ఓ చకిలం వెంకట నరసింహారావు అందించినటువంటి సేవలు అభినందనీయమని కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి ఎంపీడీవో కార్యాలయం నందు ఆయన పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొని వారిని సన్మానించి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకట నరసింహారావు విధి నిర్వహణలో ప్రజలకు అందించినటువంటి సేవలు ఎంతో అభినందనీయమని వారు ప్రజలకు అందించినటువంటి సేవలను కొనియాడారు. ప్రతి అధికారి డ్యూటీలో బాధ్యతగా పని చేసినప్పుడు అలాంటి వారికి మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలరాజు రెడ్డి, రాంరెడ్డి, డానియల్ ,ఎస్ఆర్కె శర్మ , వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు, ఉపాధి హామీ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సాగులో సాంకేతికత... అమ్మకాల్లో అధోగతి

- ధాన్యం అమ్మకాల్లో నిలువు దోపిడీ
- గోస పడుతున్న రైతులు
- రైతు సాయాలపై ఈసడింపులు

నవతెలంగాణ- రామన్నపేట

ఒకప్పుడు వ్యవసాయం అంటే ఎంతో అవస్థలతో కూడుకుని ఉండేది. నేడు పరిస్థితులు మారాయి. వ్యవసాయంలోనే 'సాయం' ఉంది. వ్యవసాయం చేయడం అంటే వందల మందికి ఉపాధి కల్పించడం. వ్యవసాయం వల్ల ఒక్క రైతు మాత్రమే బతుకుతాడనుకుంటాము. కానీ వ్యవసాయం చక్కగా సాగితే దానిపైన ఆధారపడి కూలీలు, హమాలీలు, వ్యాపారులు, మిల్లర్లు, ట్రాక్టర్స్, హార్వెస్టర్ యజమానులు, విత్తన కంపెనీలు, పౌల్ట్రీ రంగం ఇలా ఎంతో మంది బతుకులు ముడిపడి ఉన్నాయి. నాడు పశువుల దున్నకం నుండి ట్రాక్టర్ల దున్నడం వరకు.. మోట నీటి నుండి మోటార్లతో నీరు పారిండం వరకు, చేతి పంపుల పిచికారీ నుండి డ్రోన్లతో పిచికారీ వరకు, పశువులతో తొక్కించి కల్లాలు చేయడం నుండి హార్వెస్టర్‌తో నూర్పిడులు చేయడం వరకు సాంకేతికంగా ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి. కానీ రైతు బతుకు మాత్రం మారడం లేదు. కారణం పెట్టుబడిదారుడు తను తయారుచేసిన వస్తువుల తనకు నచ్చిన ధరలను నిర్ణయించి విక్రయిస్తున్నాడు. కానీ రైతు మాత్రం తాను పండించిన పంటకు సరైన ధర రాక అవస్థలు పడుతున్నాడు. చాలా సార్లు మార్కెట్లో నష్టపోతున్నాడు.

సాగులో పెరిగిన సాంకేతికత

హరితవిప్లవం ప్రారంభమైన తర్వాత దిగుబడి మూడు నాలుగింతలు పెరిగింది. హైబ్రిడ్ విత్తనాలు అందుబాటులోకి వచ్చాయి. పశువులతో దున్నడం, మోట కొట్టి నీరు పెట్టడం, పశువుల పెంట, చెట్ల ఆకులు ఎరువుగా వేయడం చేసేవారు. ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల వడ్లు పండితే అదే మహా గొప్పగా ఉండేది. ఇంటిల్లిపాది నిరంతరం వ్యవసాయ పనుల్లోనే నిమగ్నమై ఉండేవారు. వరి కోత మొదలు పెట్టడానికి వారం రోజుల ముందు నుండే పేడను పోగుచేసి కళ్ళం పేడతో అలికి కళ్లాన్ని సిద్ధం చేసేవారు. వరి కోత అయిన తర్వాత 10 నుంచి 15 రోజులు కళ్ళం (నూర్పిడి) పనులే ఉండేవి. వరి కొయ్యడం, మూడు నాలుగు రోజులు పొలంలోనే ఆరబెట్టడం, మెద కట్టలు కట్టడం, కల్లానికి చేర్చడం, కట్టలు కొట్టడం, పశువులతో తొక్కించడం, వడ్లు తూర్పార పట్టడం, ఆరబోయడం తదితర పనులు ఉండేవి. అనంతరం వడ్లను వ్యాపారి ధర చెపితే నచ్చినా నచ్చకపోయినా విక్రయించేవారు. విక్రయించిన తర్వాత కమిషన్, తరుగు పోగ డబ్బులు చేతికి రావడానికి కనీసం నెల రోజులు పట్టేది. కానీ నేడు పశువులతో వ్యవసాయం పోయి యంత్రాలు వచ్చాయి. రసాయన ఎరువులు అందుబాటులోకి వచ్చాయి. డ్రోన్ల పిచికారీ, హార్వెస్టర్ యంత్రాలతో వరి కోతలు గంటల్లోనే పూర్తి చేస్తున్నారు.

పండించడం సులభమే.. విక్రయించడమే కష్టం

వ్యవసాయంలో విప్లవాత్మకమైన మార్పులు రావడంతో యంత్రాల వినియోగం పెరిగిపోయింది. దీంతో వ్యవసాయం శ్రమరీత్యా సులభతరమైంది. సాంకేతికతను ఉపయోగించుకొని పంటలు పండించిన రైతులు మాత్రం మార్కెటింగ్ చేసుకోవడంలో మాత్రం నానా అవస్థలు పడుతున్నారు. వారి ధాన్యాన్ని నచ్చిన ధరకు అమ్ముకోవడానికి మాత్రం ఎలాంటి సాంకేతికత అందుబాటులో లేదు. ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకు రావడం, రాసులు పోయడం రోజుల తరబడి ఎదురుచూడక తప్పడం లేదు. ఈ విధానంతో రైతును తీవ్ర మానసిక, ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. పండించడం సులభతరమే అయినా ఆ పంటను అమ్ముకోవడానికి హరిగోస పడుతున్నారు. మధ్య దళారులకు, మిల్లర్లకు అమ్ముదామంటే తేమ పేరుతో విపరీతమైన తరుగు తీయడం, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కాకుండా క్వింటాకు 4, 5 వందలు తగ్గించడంతో పాటు వే బ్రిడ్జి కాంటాతో ఇక మోసాలు చెప్పనక్కర్లేదు. ఒక మిల్లు వే బ్రిడ్జ్ కాంటాకు, మరో మిల్లు వే బ్రిడ్జ్ కాంటాకు క్వింటాళ్లల్లో తేడా ఉండడంతో రైతులు నిలువునా దోపిడికి గురవుతున్నారు. చదువురాని, అమాయకపు రైతు పోతే ఆ దోపిడీకి అంతే ఉండడం లేదనడంలో సందేహం లేదు.

రైతుపై ఈర్ష్య, ద్వేషం

ఆరుగాలం శ్రమించి పంటలు పండించే రైతన్నకు నాబార్డ్ లెక్కల ప్రకారం పెట్టుబడి ఖర్చులు పోను మిగులుతున్నది రూ.781 మాత్రమే. సాగు సమయం పోను ఇతర సమయాల్లో పొట్టకూటి కోసం ఇతర పనులు చేయక తప్పడం లేదు. కల్లాకపటం ఎరుగని రైతు అందరినీ మిత్రులుగానే భావిస్తారు. కానీ రైతు పట్ల చాలా మంది మోసం చేయడంతోపాటు ఈర్ష్య, ద్వేషం పెంచుకుంటున్నారు. ఎందుకంటే వ్యాపారి, మిల్లరు ధరతో మోసం చేస్తారు. లారీ యాజమానులు ధాన్యం తరలించడానికి ప్రభుత్వం ఇచ్చే కిరాయి కాకుండా, రైతు దగ్గర అదనంగా బ్యాగుకు ఇంత అంటూ చార్జ్ వసూలు చేస్తారు. కోత యంత్రాల వారు సీజన్‌లో విపరీతంగా ధరలు పెంచుతారు. ట్రాక్టర్ యాజమాన్లు కిలోమీటరు దూరంలోపు ఉన్నా ధాన్యం తరలించడానికి వెయ్యి నుండి 15 వందల కిరాయి వసూలు చేస్తున్నారు. ఇలా అనేక అదనపు ఖర్చులు అవుతూనే ఉంటాయి. రైతులకు ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీలు, రైతుబంధు, బీమా, బోనసులు, రుణమాఫీ లాంటి అరకొర సౌకర్యాలు కల్పిస్తున్నారని ఈర్ష పడతారు. వ్యాపారి దగ్గర కొనుగోలు చేసేటప్పుడు బేరమాడరు. కానీ రైతు దగ్గర కొనుగోలు చేసేటప్పుడు మాత్రం విపరీతంగా బేరమాడుతారు. నిష్టూరంగా మాట్లాడుతారు. ఈ ధోరణి ఎప్పుడు మారుతుందో? రైతులు తమ పండించిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు, కష్టాలు లేకుండా తమకు గిట్టుబాటు అయ్యే ధరకు ఎప్పుడు అమ్ముకునే రోజులు వస్తాయో వేచి చూడాలి.

మద్దతు ధర చట్టం అమలు చేసినప్పుడే
రైతు సంఘం నాయకులు కందుల హన్మంతు- రామన్నపేట



వ్యవసాయరంగంలో గతంతో నేడు పోల్చుకుంటే ఆధునీకరణతో అనేక మార్పులు వచ్చినా కాని దోపిడీ విధానం మాత్రం పోలేదు. ఎందకంటే భూసారాన్ని బట్టి మందులు పిచికారీలాంటివి వచ్చినయ్, దోచుకునే విధానంపోలేదు. ఏదో రూపాన రైతు బలవుతూనే ఉన్నాడు. రైతు పండించిన పంటకు తాను ధర నిర్ణయించినప్పుడే అసలైన రైతు రాజ్యం వచ్చినట్లు ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిన కంటి తుడుపే. ప్రభుత్వాలు మద్దతు ధరకు చట్టం అమలు చేసినప్పుడే రైతుల పట్ల పాలక ప్రభుత్వాలకు గౌరవం ఉన్నట్లు.

రాష్ట్రంలో ఒకే పోలీస్ విధానం అమలు చేయాలి

- బెటాలియన్ కానిస్టేబుల్ డిమాండ్లను పరిష్కరించాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో ఒకే పోలీస్ విధానాన్ని అమలు చేయాలని, బెటాలియన్ కానిస్టేబుల్స్ పని భారాన్ని పెంచుతూ ఇటీవల తీసుకొచ్చిన కొత్త జీవో తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ బెటాలియన్ కానిస్టేబుల్స్ కుటుంబ సభ్యులు చేస్తున్న నిరసన వద్దకు వెళ్లి సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు తెలిపింది. వాళ్ల న్యాయమైన కోరికలు పరిష్కరించేంతవరకు సీపీఐ(ఎం)అండగా ఉంటుందని తెలిపారు. పక్క రాష్ట్రంలో అమలు చేసే విధంగానే ఒకే పోలీస్ విధానం ఉండాలని కోరారు .ఈ జీవో వల్ల పోలీసులు నిరంతరం నెలకు 26 రోజులు పనిచేయాల్సి వస్తుందని, పని భారం పెరుగుతుందని పేర్కొన్నారు. పనిభారం ఒత్తిడి వల్లతీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని దీనివల్ల కుటుంబ సభ్యులు నెల రోజులపాటు దూరంగా ఉంటున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో కొంతమంది కానిస్టేబుల్స్ ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఉన్నాయని తెలిపారు .పోలీస్ కానిస్టేబుల్ రోజువారీ డ్యూటీలో ఇంటి నిర్మాణం పనులు, వ్యవసాయపనులు, మట్టి పనులు వంటివి కూడా చేయిస్తున్నారని తెలిపారు. ఇలాంటి పనులకు అదనపు బెనిఫిట్స్ కూడా ఇవ్వటం లేదు పోలీస్ శాఖలో వెట్టి చాకిరికి స్వస్తి పలకాలని, వృత్తిపరంగా బెటాలియన్ కానిస్టేబుల్ పోలీస్లను గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులుఎస్ఆర్ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, ఆ పార్టీ మండ్ల కమిటీ సభ్యులు చింతపల్లి బయన్న, దండు రవి, ఆమనగంటి ఐలయ్య, కొప్పు శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) సత్తా చాటాలి


- సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా

నవతెలంగాణ-చౌటుప్పల్



రానున్న ఎన్నికల్లో చౌటుప్పల్ మున్సిపాలిటీలో సీపీఐ(ఎం) సత్తా చాటాలని ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా కోరారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలోని 9వ వార్డు శాఖ మహాసభ గుణమోని రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. ప్రజలందరికి ఉచితంగా వైద్యం అందించాలన్నారు. మున్సిపాలిటీలో సీపీఐ(ఎం) బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా గుణమోని అయిలయ్య, సహాయకార్యదర్శిగా నెల్లికంటి నర్సింహా ఎన్నికయ్యారు. ఈ మహాసభలో ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శివర్గ సభ్యులు దండ అరుణ్‌కుమార్, కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్, నాయకులు గుణమోని కృష్ణ, కల్లెం రాములు, దేవరకొండ శ్రీనివాస్, సుర్కంటి బలరామ్‌రెడ్డి, ఎమ్‌డి.రహీమ్, ఎమ్‌డి.అర్షియా, కొండపల్లి రాములు, జాజుల బిక్షపతి, మట్టిపల్లి మల్లేశ్ పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు మంత్రి ఉత్తమ్ శుభాకాంక్షలు



నవతెలంగాణ-సూర్యాపేట

వెలుగుల పండుగ దీపావళి తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా జిల్లా ప్రజలకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. దీపావళి సందర్భంగా ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని, ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరజిల్లాలని ఆకాంక్షించారు.

కుటుంబ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ-చండూరు



మండలంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ప్రత్యేక అధికారి రామా కృష్ణ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై మండల స్థాయి మాస్టర్ ట్రైనర్లకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యమంలో ఆయన మాట్లాడుతూ శిక్షణ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు అన్ని అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే శిక్షణలోనే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాంరెడ్డి, తహసీల్దార్ దశరథ, డిప్యూటీ తహసీల్దార్ నిర్మల, ఏ ఓ రేవతి, ఏపీఎం పుల్లయ్య, ఏపీ ఓ శ్రీను, ట్రైనర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



14 నుండి 17 సంవత్సరాలలోపు విద్యార్థిని విద్యార్థులకు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను స్థానిక ఎన్ఎస్పి క్యాంప్ పాఠశాలలో బుధవారం కాంగ్రెస్ నాయకుడు గెల్లి రవి మున్సిపల్ వైస్ చైర్మెన్ కోతి సంపత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులలో శారీరక మానసిక శక్తిని, శారీరక దారుఢ్యాన్ని ఆరోగ్యాన్ని పెంచతాయన్నారు. బాల్యం నుండే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకున్నట్లయితే భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. హుజూర్నగర్‌లో మినీ స్టేడియం ఏర్పాటుకు భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమకుమార్ రెడ్డి అయిదు కోట్ల రూపాయలను త్వరలో మంజూరు చేయించనున్నారు. క్రీడలను నిర్వహించిన నిర్వాహకులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎం డి అజామ్ బాబా దేవి శెట్టి రవి పీడీలు సునీల్ ఎం జనార్దన్ రెడ్డి ఉస్మాన్ నరేష్ రవీందర్ రెడ్డి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు సులువా చంద్రశేఖర్ వెలదండ రవి వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎండీఆర్ పాఠశాలలో దీపావళి సంబురాలు



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఎండీఆర్ పాఠశాలలో బుధవారం నరకాసుర దహనం చేసీ టపాసులను పేల్చి దీపావళి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మే రెడ్డి దామోదర్ రెడ్డి ప్రిన్సిపల్ ఎన్ భూపాల్ రెడ్డి లు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతం గా దీపావళి పండుగను జరుపుకుంటారన్నారు ఇది మన సాంప్రదాయం అన్నారు దీపావళి పండుగ ఏవిధంగా ఏర్పడింది అన్న విషయాన్ని విద్యార్థులకు తెలియజేశారు విద్యార్థులు తోటి విద్యార్థుల పట్ల స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఏట నర్సిరెడ్డి పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అమరవీరుల వారోత్సవాలను నిర్వహించాలి

నవతెలంగాణ-నకిరేకల్

అమరవీరుల వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ నిర్వహించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఇందూరు సాగర్, అంబటి చిరంజీవి బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో మెరికలాంటి పోరాట యోధులు చంపివేయబడ్డారని, అలాగే ప్రతిఘటన పోరాట నిర్మాత చంద్రపుల్లారెడ్డి కూడా నవంబర్ 9న నేలకొరిగారని, వారిని స్మరించుకుంటూ నవంబరు 1 నుండి 9 వరకు అమరవీరుల వారోత్సవాలు జరుపుతున్నట్లు తెలిపారు.

సొసైటీ గేమ్స్‌లో సాగర్ బీసీ గురుకుల విద్యార్థుల విజయ కేతనం

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ మహాత్మా జ్యోతి బా పూలే బీసీ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు సొసైటీ క్రీడా పోటీలలో విజయ కేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ,కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసానికి, శరీరధారుఢ్యానికి ఉపయోగపడతాయని అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ ను మెమొంటోలు అందజేశారు. ఈనెల 27వ తేదీ నుండి 29 వరకు అనంతారంలో జరిగిన సొసైటీ క్రీడా పోటీలలో వివిధ విభాగాలలో పాల్గొన్న విద్యార్థులలో 19 సంవత్సరాల విభాగంలో100 మీటర్ల పరుగు పందెంలో ప్రేమ్ కుమార్ మొదటి బహుమతి సాధించగా 800 మీటర్లు 1500 మీటర్లు విభాగంలో జె. సాయి ద్వితీయ బహుమతి 3 కె విభాగంలో నందకిషోర్ ప్రథమ బహుమతి సాధించారు. హైజంపులో శ్రీకాంత్ మొదటి బహుమతి, డిస్కస్ త్రో, షాట్ పుట్ లో భరత్ రెండవ బహుమతి, చెస్ ఆటలో సిద్దు మొదటి బహుమతి, మార్చ్ ఫాస్ట్ లో మొదటి బహుమతి సాధించారు .14 సంవత్సరాల విద్యార్థుల ఆటల పోటీల లో100,200, మీటర్లలో చరణ్ ద్వితీయ బహుమతి 600 మీటర్ల పరుగు పందెంలో చరణ్ మొదటి బహుమతిని సాధించాడు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల పిడి జ్యోతి, పి ఈ టి నరసింహ ఎస్కార్ట్ టీచర్లు శ్రీనివాస్, సైదులు పాల్గొన్నారు.

పేదవారి అకౌంట్లో రూ.20 లక్షలు ఎప్పుడు వేస్తారు ?

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్‌కే యాకూబ్

నవతెలంగాణ-గరిడేపల్లి



బీజేపీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి పేద వాడి అకౌంట్‌లో రూ.20 లక్షలు ఎప్పుడు వేస్తారో చెప్పాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్‌కే యాకూబ్ డిమాండ్ చేసారు. బుధవారం మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నల్లధనం తీసుకొచ్చి పేదవాళ్ళ అకౌంట్‌లో రూ.20లక్షలు వేస్తానని ఇంతవరకు వెయ్యలేదన్నారు. బీజేపీ నాయకులు గల్లీ నుండి ఢిల్లీ వరకు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. మరోపక్క మతసామరస్యానికి విఘాతం కలిగిస్తూ ప్రజాస్వామ్యాన్ని లౌకికవాదాన్ని కూలి చేస్తున్నారని అన్నారు భారత రాజ్యాంగ సంస్థ అయిన కొన్ని కంపెనీలను టెలికాం రైల్వే బొగ్గు ఎల్ఐసి వంటి ఆర్థిక లాభాలు చేకూర్చే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పి దేశాన్ని దివాళీ తీస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేసి పోరాటం చేయాల్సిన బాధ్యత దేశ యువతపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడెప్ గోపయ్య వెంకట రమణ సోమయ్య రోశమ్మ నిమ్మల లక్ష్మమ్మ ముత్యాలమ్మ చంద్రమ్మ బుల్లి వెంకన్న బండ్ల నాగమ్మ పవన్ మల్లయ్య శీను పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువు పొడగింపు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని చలకుర్తి క్యాంపు నందు ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో 2025- 26 విద్యా సంవత్సరానికి గాను 9వ తరగతి ,11వ తరగతిలో ప్రవేశం కోసం ప్రవేశ ఎంపిక పరీక్షకు హాజరయ్యేందుకు ఆన్ లైన్లో దరఖాస్తు గడువును పరిపాలనా కారణాల రీత్యా నవంబరు 9 వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ ఆర్ నాగభూషణం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ప్రభుత్వ, లేదా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో ప్రస్తుతం 8వ తరగతి ,10వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం 8వ తరగతి 2024-25 ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే చదువుతూ వుండి, విద్యార్థుల తల్లిదండ్రుల నివాసం ఉమ్మడి నల్గొండ జిల్లాలోనిదై ఉండాలని తెలిపారు.నవోదయలో 11వ తరగతి ప్రవేశం కోసం విద్యార్థుం ప్రస్తుతం 10 వ తరగతి ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే చదువుతూ వుండాలని పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఏదైనా ఇంటర్నెట్ సెంటర్ ద్వారా లేదా మొబైల్ ఫోన్ ద్వారా ఆన్ లైన్ లో ఉచితంగానే దరఖాస్తు చేసుకోవచ్చుని తెలిపారు.వివరాలకు 91917741670౦ 919652845807 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

జనగామ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి పార్థివ దేహం అప్పగింత

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం శారాజిపేట గ్రామ నివాసి మంత్రి లక్ష్మీ(90) (భర్త స్వాతంత్ర్య సమరయోధులు కిష్టయ్య) అనారోగ్యంతో మరణించారు.కాగా ఆమె మృతదేహాన్ని సమాజ హితం కోరి కుటుంబసభ్యులు, కుమారుడు మంత్రి దేవేందర్ , కూతుర్లు ముగ్గురు, మనుమలు, మనవరాలు, వైద్య విద్య నిమిత్తం మెడికల్ కాలేజీకి అప్పగించుటకు ముందుకొచ్చారు. తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ,వరంగల్ ప్రేమ సేవాసదనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక అంబులెన్స్‌లో పార్థివదేహాన్ని, ప్రభుత్వ మెడికల్ కాలేజ్ జనగామ ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్‌రావుకు, అనాటమీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ మానస, డాక్టర్ జితేంద్ర అనాటమీ సిబ్బంది బుధవారం అప్పగించారు. ఈ పార్థీవ దేహంతో 100 మంది వైద్య విద్యార్థులు వైద్య విద్యను నేర్చుకు ంటారని, శాస్త్ర పరిశోధనకు కూడా తోడ్పడుతుందని వైద్యులు పేర్కొన్నారు. ఈకా ర్యక్రమంలో బంధు మిత్రులు ఖుర్షీద్‌పాషా, ప్రేమ సేవాసదనం వ్యవస్థాపకులు మోహన్‌రావు, రామన్న, వెంకటేశ్, మల్లారెడ్డి, రాజేంద్రప్రసాద్, దళపతి, జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

బీసీ గర్జనకు తరలి రావాలి

నవతెలంగాణ-త్రిపురారం

నవంబర్ 3న మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించనున్న బీసీ గర్జనను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు పులిజాల విష్ణు కుమార్, దూళిపాల రామచంద్రయ్య, జంగిలి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో హలో బీసీ - చలో మిర్యాలగూడ బీసీ గర్జన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు రాజకీయ రంగంలో, విద్యా రంగంలో తీరని అన్యాయం జరుగుతుందన్నారు. బీసీ ల జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో వాటా కల్పించాలని డిమాండ్ చేస్తూ బిసి గర్జనను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ గర్జనకు ముఖ్య అతిథులుగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రిటైర్డ్ ఐఎఎస్ టి.చిరంజీవులు, మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు, కృష్ణయ్య, బడుగుల లింగయ్య యాదవ్, నేతి విద్యాసాగర్, చెరుకు సుధాకర్, పూల రవీందర్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కి కరుణాకర్, దొంత రవి కుమార్, క్యామ గిరి ప్రసాద్, దూళిపాల యాదయ్య, గాదె మధు, రాము, చింతకాయల యాదయ్య అంజి పాల్గొన్నారు.

నిబద్ధత కలిగిన వ్యక్తి అనంతరాములు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ప్రజల కొరకు నిబద్ధతతో పనిచేసిన వ్యక్తి అనంతరాములు అని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో దీనశారణ్యం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనంత రాములు జ్ఞాపకార్థం నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలు ముగిశాయి. ఏసీపీ ఎ. రమేష్‌కుమార్‌తో కలిసి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు చింతల సాయిబాబా, సీఐ కొండల్‌రావు, ఎస్ఐ రజనీకర్, వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని అన్ని గ్రామాలలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మండల స్పెషల్ ఆఫీసర్ బి వేణుగోపాల్ అధికారులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే పై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వేపై ఏవైనా సందేహాలు ఉంటే సర్వే చేయడానికంటే ముందే నివృత్తి చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్యుమరేటర్లకు సర్వే పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీవో మున్నయ్య, డిటి తారకరామన్, సూపరింటెండెంట్ సయ్యద్ యాకుబ్, ఎంపీ ఓ రవికుమార్, ఆయా శాఖల అధికారులు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం అదనపు కలెక్టర్‌లను బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేస్తున్న బీఎస్ లత జగిత్యాల జిల్లాకు బదిలీ చేయగా, సూర్యాపేటకు అదనపు కలెక్టర్‌గా వచ్చిన పి.రాంబాబు బుధవారం బాధ్యతలను చేపట్టారు. అదనపు కలెక్టర్‌కు జెడ్పి సీఈఓ వి.అప్పారావు, డిపివో నారాయణరెడ్డి, కలెక్టర్ కార్యాలయం పాలనాధికారి సుదర్శన్ రెడ్డితో పాటు అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు.

మానవ ప్రగతి దిశ, దశ నిర్దేశి గణిత శాస్త్రం

- ఎంజీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



మానవ ప్రగతి దిశ దశ నిర్దేశి గణిత శాస్త్రం తో నే ఉంటుందని ఎంజీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల వేదికగా గణితశాస్త్రం విభాగం, తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (టీజీ కాస్ట్) సహకారంతో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 'రీసెంట్ అడ్వాన్సస్ ఇన్ మ్యాథమెటికల్ సైన్సెస్' అంశంపై బుధవారం ఒకరోజు జాతీయ సెమినార్ నిర్వహించారు . గణిత శాస్త్ర విభాగ అధిపతి డా మద్దిలేటి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి మాట్లాడుతూ ఉత్పత్తి, సేవా రంగం ఇతరత్రా మానవ మనుగడకు ఉపకరించే ప్రతి అంశంలో గణిత శాస్త్రం సేవలను వివరించారు. కర్నాటక దేవనగిరి విశ్వవిద్యాలయం ఆచార్య బిసి ప్రసన్న కుమార మాట్లాడుతూ కృత్రిమ మేధా, మెషిన్ లర్నింగ్ లో గణిత శాస్త్ర వినియోగంపై విద్యార్థులకు వివరించారు. జీవశాస్త్రాలు రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్రం సామాజిక శాస్త్రాల్లో జరిగే ప్రతి పరిశోధనలో విశ్లేషణలకు గణితం యొక్క ఆవశ్యకతను వివరించారు. అనంతరం వ్యాసరచన వకృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం 31న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జరుపుకునే రాష్ట్రీయ ఏక్తా దివస్ ను గుర్తుచేస్తూ దేశ సమగ్రతకు ఐక్యతకు పాటుపడుతామని ప్రతిజ్ఞను చేశారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా ప్రేమ్ సాగర్, సైన్స్ డీన్ ఆచార్య వసంత, సి ఓ ఈ డా ఉపేందర్ రెడ్డి, డా హైమావతి, డా శ్రీనివాస్ డా కిరణ్ కుమార్, డా రామచంద్రుడు,మాధురి, రూప, తిరుమల, సత్తిరెడ్డి , స్వామి, మధుసూదన్ రెడ్డి, భిక్షమయ్య, చిలుకూరి రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ కుట్రలు భగ్నం



- రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, నిమ్మల శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-సూర్యాపేట

కరెంట్ చార్జీలను పెంచాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని బీఆర్‌యస్ భగ్నం చేసిందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, గ్రంధాలయా సంస్థ జిల్లా చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్‌లు అన్నారు. బీఆర్‌యస్ పోరాటంతోనే విద్యుత్ చార్జీల నిలుపుదల జరిగిందని పేర్కొంటూ బుధవారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహనికి నిర్వహించిన పాలాభిషేకం కార్యక్రమంలో వారు మాట్లాడారు. చార్జీల నిలుపుదల కోసం ఎలక్ట్రిసిటీ రెగ్యులటరీ కమిషన్ ముందు తమ వాదనలు వినిపించి చార్జీలు పెంచకుండా తద్వారా పేద ప్రజలపై భారం పడకుండా చూడడంలో పార్టీ సాధించిన గొప్ప విజయం అని పేర్కొన్నారు. ప్రధానంగా విద్యుత్ శాఖ మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డితో పాటు పార్టీలో ఇతర నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన వాదనలతో రేవంత్ రెడ్డిని బెంబేలెత్తించారని తెలిపారు. అధికారంలో లేకపోయినప్పటికి ఎలక్ట్రిసిటీ రెగ్యులటరీ కమిషన్ పబ్లిక్ హియరింగ్ లో పాల్గొని ప్రజల పక్షాన కొట్లాడి విద్యుత్ చార్జీలు పెరగకుండా అడ్డుకట్ట వేయడం జరిగిందని వివరించారు. ప్రజల పక్షాన పార్టీ నిరంతరం పోరాటాలు చేస్తుందని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని రానున్న కాలంలో అది మరింత ఉధృతం కావడం ఖాయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, సీనియర్ నాయకులు,కౌన్సిలర్ తాహెర్, నాయకులు లవకుశ, నెమ్మాది భిక్షం, జీడీ భిక్షం, బూర బాల సైదులు గౌడ్, సవరాల సత్యనారాయణ, బత్తుల జానీ, దేశగాని శ్రీనివాస్ గౌడ్, సల్మా, సురేష్, మోత్కూరి సందీప్ పాల్గొన్నారు.



'చందన'లో దీపావళి సంబరాలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని చందన స్కూల్‌లో బుధవారం దీపావళి సంబరాలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు నరకాసుర ప్రతిమను దహనం చేశారు. దీపాలు వెలిగించారు. బాణాసంచా కాల్చారు. సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి మాట్లాడారు.ఎప్పటికైనా చెడు మీద మంచి విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు స్వప్న, పద్మ గీత, రేణుక, అర్చన, జగదీశ్వరి, కవిత, రమ, దీప, శ్రీలత, లావణ్య పాల్గొన్నారు.



రాష్ట్ర హాకీ క్రీడలకు ఆలేరు విద్యార్థులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

68వ, స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండ జిల్లాలోని మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్ /17, బాల బాలికల 68వ హాకీ క్రీడలు నిర్వహించగా క్రీడలలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ఆలేరు క్రీడాకారులు ఎంతో ప్రతిభ కనిపించి రాష్ట్రస్థాయి క్రీడలకు ఐదుగురు విద్యార్థులు గంగాధరం సందీప్, నోముల సాయి, బీర్రు సాయిగణేష్, రాజబోయిన మణి ఎంపికయ్యారు. నవంబర్ 4 నుండి 7 వరకు హైదరాబాదులో జరుగు రాష్ట్ర హాకీపోటీలలో పాల్గొంటారు. క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.మంజుల, రావుల సత్యనారాయణరెడ్డి, పోరెడ్డిరంగయ్య, కే.స్వర్ణలత, కే.సైదులు, జ్ఞానప్రసన్న, పరమేశ్వరరావు, నరేందర్‌స్వామి, సత్యనారాయణ, దాసరి మేఘరాజ్, దూడల వెంకటేష్, కొండ్రా మల్లేశం, కవిత అభినందించారు.

శరవేగంగా జరుగుతున్న రాజా మార్కండేయ రికార్డింగ్ అండ్ డబ్బింగ్ పనులు

నవతెలంగాణ-ఆలేరు టౌన్



శ్రీ జగన్మాత రేణుకా క్రియేషన్స్ ప్రొడక్షన్ నెంబర్‌వన్ రాజా మార్కండేయ వేట మొదలైంది. క్యాప్షన్‌తో త్వరలో విడుదల కాబోతున్న చిత్రంలో పూజారి పాత్రగా నటించిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్యస్వామి హైదరాబాదులోని రికార్డింగ్ స్టూడియోలో బుధవారం డబ్బింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వంగపల్లి మాట్లాడుతూ శివుడి పరమ భక్తుడు రాజా మార్కండేయుని పేరు పెట్టి సినిమాను చిత్రీకరించిన డైరెక్టర్ బన్నీ యశ్వంత్‌కు నిర్మాతలు సామా శ్రీధర్ పంజాల వెంకటగౌడ్, గౌరీశెట్టి శ్రీనివాస్‌లకు ధన్యవాదాలు తెలిపారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి, పరమ భక్తుడను, శ్రీ రేణుకఎల్లమ్మ తల్లి ఉపాసకులైన నాకు, నిజజీవితంలో పూజారిగా ఉన్న నన్ను పరమశివుడికి పూజారిగా నటించే అవకాశం కల్పించినందుకు అభినందనలు తెలిపారు.



ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-మఠంపల్లి

తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు పోతబత్తిన శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పరామర్శించారు. అనంతరం చికిత్స నిమిత్తం రూ.55 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని శ్రీనివాస్‌కు పార్టీ పరంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ విషయాన్ని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య, సీనియర్ నాయకులు మన్నెం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, డాక్టర్ కే ఎల్ ఎస్ రెడ్డి, హుజూర్నగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు,మాజీ జడ్పిటిసి బానోతు జగన్ నాయక్, జేఏసీ నాయకులు మేకల నాగేశ్వరరావు, పార్టీ మండల మాజీ అధ్యక్షులు కోలాహలం కృష్ణంరాజు, కోలాహలం లక్ష్మీనరసింహరాజు, వేముల రంగాచారి, కోటానాయక్, కుందూరు వెంకటరెడ్డి, అశోక్ నాయక్, నాగు నాయక్ జాల కిరణ్ యాదవ్, సాముల పుల్లారెడ్డి, రామచంద్రయ్య పాల్గొన్నారు

ధాన్యం కొనకపోవడంతో రైతులు ఇబ్బందులు

నవతెలంగాణ-చిట్యాల



ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా కాంటాలు చేయక పోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ఐకేపీ సెంటర్‌ను సీపీఐ(ఎం), రైతు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పరిశీలించి రైతులతో వారు మాట్లాడారు. మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం), వివిధ రాజకీయ పార్టీలతో పాటు రైతు సంఘాలు కోరడంతో చిట్యాల, ఉరుమడ్ల, నేరడ, వెలిమినేడు, ఆరెగూడెం, గుండ్రాంపల్లి తదితర గ్రామాల్లో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, కాంటాలు ఏర్పాటు చేయకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఎగుమతులు పెంచి, రైతాంగాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. దీపావళి పండుగ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దనే జరుపుకునే పరిస్థితి దాపురించిందన్నారు. సకాలంలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయకపోతే, రాజకీయాలకు అతీతంగా రైతుల పోరాట, ఆందోళన కార్యక్రమాలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి అరూరి శ్రీను, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, మండల అధ్యక్షులు లడే రాములు, సిపిఎం మండల నాయకులు గుడిసె లక్ష్మినారాయణ,జిట్ట స్వామి, బొడ్డు బాబురావు, కోనేటి రాములు తదితరులు పాల్గొన్నారు

సీఎం సహాయనిధి పేదలకు గొప్ప వరం

నవతెలంగాణ-శాలిగౌరారం

ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరమని కాంగ్రెస్ పార్టీ మాదారం గ్రామ శాఖ అధ్యక్షులు తోటకూరి పరశురాం అన్నారు.మండల పరిధి లోని మాదారం గ్రామానికి చెందిన తీగల సత్తయ్య కు మంజూరైన రూ.60వేల విలువ గల సీ ఎం రిలీఫ్ పండ్ చెక్కు ను స్థానిక కాంగ్రెస్ నాయకుల తో కలిసి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొట్టబత్తుల నాగేశ్వర్, నోముల శ్రీకాంత్, గద్దపాటి సైదులు, బందెల శ్రీనివాస్, ఇందనూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన చౌటుప్పల్ మండల త్రిపుల్ ఆర్ బాధితులు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండల రీజినల్ రింగ్ రోడ్డు భూనిర్వాసిత రైతులు,ప్లాట్ల యజమానులు కేంద్రహోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్‌ను హైదరాబాదులో బుధవారం చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా రైతులు నార్త్ సైడ్ త్రిపుల్ ఆర్ అలైన్మెంట్‌ను ఓఆర్ఆర్ నుండి 28 కిలోమీటర్లకుపరిమితం చేశారని, దీనివలన చౌటుప్పల్ భువనగిరి గజ్వేల్ మున్సిపాలిటీలు రెండు మూడు భాగాలుగా విడిపోతున్నాయని వివరించారు. 40 కిలోమీటర్లకు అలైన్మెంట్ మార్చితే మున్సిపాలిటీ విడిపోకుండా గ్రామీణ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. మున్సిపాలిటీ లోని భూముల ఎకరానికి బహిరంగ మార్కెట్ వాల్యూ సుమారుగా 2,5 కోట్లు,హెచ్‌ఎండిఏ ప్లాట్లు గజానికి సుమారుగా రూ.20వేలు ఉండగా,ప్రభుత్వం మాత్రం నష్టపరిహారం ఎకరానికి రూ.20 లక్షల నుండి రూ. 30 లక్షలు,హెచ్‌ఎండి ప్లాట్లలో గజానికి రూ.5వేల నుండి రూ.6వేల వరకే ఇస్తామంటున్నారని తెలిపారు. త్రిపుల్ ఆర్ బాధితుల గోడును విన్న మంత్రి బండి సంజయ్ సానుకూలంగా స్పందిస్తూ దీనిపైన విచారణ జరిపి రైతులకు తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి గంగిడి మనోహర్‌రెడ్డి,భూ నిర్వాసితులు సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి చౌటుప్పల్ మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, బీజేపీ మండల నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి,మరుపాక లింగంగౌడ్, కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్,చింతల సుధాకర్‌రెడ్డి,ప్రభాకర్‌రెడ్డి, జాల శ్రీశైలంయాదవ్,జాల జంగయ్యయాదవ్, జాల వెంకటేష్‌యాదవ్ జాల నర్సింహ, గుండె బోయిన గాలయ్య,వేణుయాదవ్,భోగయ్య, ప్రకాష్‌రెడ్డి,జోసెఫ్,కార్తీక్,కనకరాజు,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

బెల్లం,పటిక పట్టివేత

- రెండు ఆటోలు స్వాధీనం.ఇద్దరు వ్యక్తుల అరెస్టు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



నల్లగొండ జిల్లా నేరేడుగొమ్మ మండలం జోడుబాయ్ తండాలో నాటుసారా తయారీకి నల్లబెల్లం సరఫరా అవుతుందనే సమాచారం మేరకు ఎస్‌టిఎఫ్ టీమ్ బుధవారం దాడులు నిర్వహించారు. దాడుల్లో బెల్లంతోపాటు పటిక , రెండు ఆటోలను, ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే..నల్లగొండ జిల్లా దేవరకొండ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌టిఎఫ్ టీమ్ ఎస్సై బాలరాజ్ టీమ్ దాడులు నిర్వహించి నాటుసారా తయారీకి వినియోగించే 450 కిలోల నల్ల బెల్లం, 50 కేజీల పటిక, 10 లీటర్ల నాటు సారాను పట్టుకున్నారు.జోడుబాయ్ తండాలలోకి తీసుక వెళుతుండగగా బెల్లాని పట్టుకున్నారు. హైదరాబాద్ నుంచి జోడుబాయ్ తండాకు కారులో వచ్చిన బెల్లాన్ని ఆటోల్లోకి తరలిస్తున్న క్రమంలో ఎక్సైజ్ పట్టుకుంది. రూ.50 వేల విలువ చేసే బెల్లం, పటికతో పాటు రూ.4 లక్షల విలువ చేసే రెండు ఆటోలను, రూ. ఐదు లక్షల విలువ చేసే కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుల్లో కేశవత్ శ్రీను, కుమారులను అరెస్టు చేశారు. బెల్లం,పటికను పట్టుకున్న టీమ్‌లో ఎస్‌టిఎఫ్ ఎస్సై బాలరాజుతోపాటు హెడ్ కానిస్టేబుల్ విజయ కృష్ణ , కానిసేబుళు యాదాగిరి, కౌశిక్ పాల్గొన్నారు. బెల్లాన్ని పట్టుకున్న ఎస్‌టిఎఫ్ టీంను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్‌టిఎఫ్ టీం లీడర్ ప్రదీప్‌రావు అభినందించారు.

సమగ్ర కులగణన అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి

- మేమెంతో మాకంత వాటా దక్కాల్సిందే
- బీసీ కుల సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీనేత లింగంగౌడ్

నవతెలంగాణ-మిర్యాలగూడ



సమగ్ర కులగణన అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. నవంబర్ 6నుంచి కులగణన సర్వే ప్రారంభమవుతున్న సందర్భంగా పట్టణంలోని ఎన్ఎస్పి గెస్ట్ హౌస్ లో కుల సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మొదటి కులగణన సర్వే గనుక ఈ సర్వేను బీసీ కమిషన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా శాస్త్రీయంగా,హేతుబద్ధంగా నిర్వహించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబడాలన్నారు. సమగ్ర కులగణనుపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం కల్పించాలని మీడియా ద్వారా ప్రతి పల్లెకు, ప్రతి గూడెంకు ప్రతి బస్తికి చేరుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించడానికి కమిషన్ ప్రణాళిక రూపొందించాలని కోరారు. డీటీఎఫ్ నాయకులు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ కులగణన అనేది బీసీల యొక్క సామాజిక ఆర్థిక అభివృద్ధికి తోడ్పడే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ గుండు శ్రీరాములు గౌడ సంఘం నాయకులు, మున్నూరు కాపు సంఘం నాయకులు కంచి సత్యనారాయణ, జ్వాలా వేంకటేశ్వర్లు,పద్మశాలి సంఘం నాయకులు తిరందాసు వేణుగోపాల్,రజక సంఘం నాయకులు ఎర్రబెల్లి దుర్గయ్య,బొల్ల రామ నరసయ్య పద్మశాలి సంఘం నాయకులు, మున్నూరు కాపు సంఘం మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు పందిరి వేణు,యాదవ సంఘం డివిజన్ అధ్యక్షులు చిమట ఎర్రన్న,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మహేష్ గౌడ్ ,మందాడి శంకర్,కొత్త వెంకట్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు,నల్లగంతుల నాగభూషణం వేమవరపు భీమరాజు ,నరేందర్ మండలి సావిత్రి ,ఊరిబండి శ్రీనివాస్ యాదవ్ ,కంపసాటి మధుసూదన్ యాదవ్ ,రేపల్లి సత్య ప్రకాష్ నాయుడు ,భూపతి నరేష్ గౌడ్, దోనేటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా రాజగోపాల్ రెడ్డి'



నవతెలంగాణ- మునుగోడు

ఆపదలో ఉన్న కుటుంబానికి ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలతో పాటు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తమ సొంత ఆర్థిక సహాయాన్ని అందిస్తూ ఆ కుటుంబానికి అండగా ఉండాలనేదే రాజగోపాల్ రెడ్డి లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు అన్నారు . బుధవారం మండలంలోని ఊకోండి , ఇప్పర్తి , సింగారం గ్రామాలలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కులు మంజూరైన లబ్దిదారులకు చెక్కులను అందజేశారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేడి నాగలక్ష్మి యాదగిరి ,గ్రామ మాజీ సర్పంచ్ లు నడింపల్లి యాదగిరి , నిమ్మల స్వామి, మాదగోని రుషి గౌడ్, ఉపసర్పంచ్ యర్రమాద వెంకన్న ,బోయపల్లి శంకర్ ,బోయపల్లీ సత్తయ్య , దొడ్డి భద్రయ్య ,జాల యాదయ్య ,బొడ్డుపల్లి లావణ్య ,చందపాక యాదయ్య తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ పోరాట ఫలితంగానే విద్యుత్ చార్జిల పెంపు ఉపసంహరణ



యాదగిరిగుట్ట: పదేండ్లలో ఏనాడూ విద్యుత్ చార్జీలు బీఆర్ఎస్ ప్రభుత్వం పెంచలేదని.. కానీ ప్రభుత్వం కేవలం 10 నెలల్లోనే రూ.18,500 కోట్ల విద్యుత్‌చార్జీలను పెంచాలని చూసిందని, బీఆర్ఎస్ పోరాట ఫలితంగానే విద్యుత్ చార్జిల పెంపు ఉపసంహరణ జరిగిందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి ఆరోపించారు.యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజలపై విద్యుత్ భారాన్ని పెంచాలని రేవంత్ సర్కార్ యత్నిస్తే.. దానిని ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో అడ్డుకున్నారన్నారు.విద్యుత్ ప్రతిపాదనలను ప్రభుత్వం చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా వాటిని వ్యతిరేకించాలని పబ్లిక్ హియరింగ్‌లో పాల్గొని ఈఆర్‌సిని బీఆర్ఎస్ ఒప్పించగలిగిందన్నారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మెన్ ఇమ్మడి రాంరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ కాటంరాజు, కౌన్సిలర్ ఆవుల మమతా సాయియాదవ్,యువజన విభాగం అధ్యక్షులు ముఖ్యర్ల సతీష్‌యాదవ్, ఆర్.శ్రీధర్,పేరబోయిన సత్యనారాయణ, బండ రామస్వామి, కంసానిస్వామి, చందు,నర్సింగ్, క్రాంతికుమార్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పుడమికి పచ్చని రంగేసినట్లు

నవతెలంగాణ-బొమ్మలరామారం

పుడమికి పచ్చని రంగేసినట్లు బంతిపూల సాగు ఆకట్టుకుంటోంది.రెండురంగుల కలయిక చూసే వారికి కట్టిపడేస్తోంది.ఓవైపు పసుపు,మరోవైపు ఎరుపురంగు పూలు ఆహ్లాదాన్ని అందిస్తున్నాయి.యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం చీకటిమామిడి తిరుమలనాధ స్వామి వారి ముఖద్వారం వద్ద గిరిజనుల వ్యవసాయ క్షేత్రంలో బంతిపూల సాగు వాహనదారులకు ఆహ్లాదాన్ని కలిగిస్తుంది.దీపావళి పండుగకు అవసరమైన సామాగ్రి తో పాటు రోడ్డుకు ఇరువైపులా పూలు విక్రయాలు జోరుందుకున్నాయి.కిలో బంతిపూలు రూ.100 నుంచి రూ.150 వరకు విక్రయిస్తున్నాయి.

తాజ్‌పూర్‌లో ఇంటింటా దినపత్రిక

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో తన సొంత ఖర్చుతో ఒక సంవత్సరం వరకు ఇంటింటా దినపత్రిక కార్యక్రమాన్ని బీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం నెల రోజుల నుండి ఏడాది వరకు ప్రతి ఇంట దినపత్రిక వేయిస్తామన్నారు.పత్రికను చదవడం వలన విద్యార్థులు అవగాహన వస్తుందని, సుమారు 150 పత్రికలు గ్రామానికి వస్తున్నాయన్నారు.గ్రామ ప్రజలకు, యువకులకు, చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు చదువు, సమాజంపై అవగాహన కలుగుతుందన్నారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావొచ్చన్నారు.ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు తెలుస్తాయన్నారు. ఇలాంటి పేపరే కాకుండా అనేక సేవలు గ్రామానికి తను స్వయంగా సొంతంగా చేస్తున్నట్టు తెలిపారు.సామాజిక కార్యక్రమాలు గ్రామంలో చేపట్టడం పట్ల గ్రామ ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

మాదిగల ధర్మయుద్ధ మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-రామన్నపేట

నవంబర్ 14న నల్గొండ జిల్లాకేంద్రంలో నిర్వహించనున్న మాదిగల ధర్మయుద్ధ మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు.బుధవారం మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుచేయకుండా మాదిగ జాతిని మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి విధానాన్ని నిరసిస్తూ మాదిగల ధర్మయుద్ధ మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పును అమలుచేయకుండా తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ భర్తీలు చేపడుతూ మాదిగలకు తీరని అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు.మాదిగల నోటికాడి ముద్దను లాగేస్తున్న మాదిగ నమ్మకద్రోహి రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. ఈ సమావేశంలో ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి శంకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరసాని గోపాల్, నాయకులు ఈర్లపల్లి మల్లయ్య, కక్కిరేణి పాపయ్య, కందాల దేవేందర్, జిల్లా కార్యదర్శి నల్ల స్వామి, మండల కన్వీనర్ నకిరేకంటి సతీష్, కోళ్ల జహంగీర్, నోముల చిరంజీవి, కొండగడప నరేష్, కోళ్ల వెంకన్న, కొండగడప సుధాకర్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలి

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

వెలుగుల పండుగ దీపావళి తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి సందర్భంగా ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని పేర్కొన్నారు. ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని, ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరాజిల్లాలని ఆకాంక్షించారు.

లంచం ఇవ్వడం తీసుకోవడం నేరం

- **విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా ఎస్వీ డిగ్రీ కళాశాలలో మారథాన్**


నవతెలంగాణ-సూర్యాపేట

విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నవంబరు 3వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని విజిలెన్స్ సిఐ డి.లింగయ్య అన్నారు. బుధవారం స్థానిక ఎస్వీ కళాశాలలో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాల నిర్వహణలో భాగంగా మారథాన్ కార్యక్రమన్నీ నిర్వహించారు. సమగ్రత, అవినీతి నిర్మూలన, లంచం ఇవ్వచూపడం, తీసుకోవడం నేరం వంటి అంశాలపై నవంబరు 3వ తేదీ వరకు కల్చర్ ఆఫ్ ఇంటెగ్రిటీ ఫర్ నేషన్స్ ప్రాస్పర్టీ అనే థీమ్‌తో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పబ్లిక్‌లో అవినీతి నిర్మూలనపై వాక్‌థాన్‌లు, మారథాన్‌లు, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా సోషల్ మీడియా ద్వారా వీటి గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మహేందర్, దుర్గ ప్రసాద్, ఉపేందర్, మధు, విద్యుత్ ఎస్ ఈ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చిత్రలేఖనం విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-చండూరు

మండలంలోని కొండాపురం గ్రామంలో ఎంపీయుపీఎస్ విద్యార్థినులు స్వతహాగా చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు ఆ స్కూల్ ప్రధానోపాధ్యాయులు భూతం ముత్యాలు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం అక్కినపల్లి భద్రయ్య, ఉపాధ్యాయురాలు జనగాం పావని, ఎం నిర్మల, కట్ట రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



కుంభం రాంరెడ్డికి ఘన నివాళి

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని శివన్నగూడ గ్రామానికి చెందిన పోలీస్ పటేల్ కుంభం రాంరెడ్డి ఇటీవల మృతి చెందారు.బుధవారం ఆయన దశదినకర్మ సందర్భంగా చితప్రటానికి పలువురు నాయకులు పూలమాలలువ ఏసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు,శివన్నగూడ మాజీ సర్పంచ్ చెరుకు లింగం గౌడ్,శివన్నగూడ తాజా మాజీ సర్పంచ్ చిట్యాల సబితా యాదగిరిరెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్యాల రంగారెడ్డి,కాలం శేఖర్ రెడ్డి,జిల్లాగోని నరసింహ,పాల్గొన్నారు.

5,6వ తేదీల్లో ..

ఎస్టీఓ, ఏపీపీఓ కార్యాలయాల ఎదుట ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడటౌన్

పెండింగ్ డీఏ, డీఆర్ అమలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 5,6 తేదీల్లో ఎస్టీఓ, ఏపీపీఓ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించనున్నట్టు టాప్రా రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి తెలిపారు. బుధవారం నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ... ముఖ్యంగా పెన్షనర్లకు కావాల్సింది హెల్త్ కార్డులపై కార్పొరేట్ హాస్పిటల్స్‌లలో నాణ్యమైన వైద్యం అన్నారు. వయోవృద్ధులు అనేక జబ్బులు గుండె జబ్బులు, న్యూరో , కిడ్నీ , శ్వాసకోశ జబ్బులు, ఇవిగాక దీర్ఘకాలిక జబ్బులు షుగర్, బీపీ, థైరాయిడ్ వంటివే కాక ప్రస్తుత కాలంలో క్యాన్సర్ జబ్బులతో ఇబ్బంది పడుతున్నారనితెలిపారు. పెన్షనర్లు సర్వీసులో ఉన్నప్పుడు ఈ దేశం కోసం, రాష్ట్రం కోసం సేవలందించారన్నారు. ప్రజలందరి ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత అన్నారు. దిగువ తరగతి ప్రజలకు మాత్రమే ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నారని, మధ్య తరగతి ప్రజలకు, ఆ మధ్యతరగతి ప్రజలలో భాగమైన ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రభుత్వం ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. వైద్యం అందుతుందనే ఉద్దేశం తో 1శాతం కంట్రిబ్యూషన్ కు అంగీకరించా యని అయితే ప్రజల ఆరోగ్య బాధ్యత ప్రభుత్వానిది కాబట్టి, ప్రజలకు వైద్యం అందించే ఆరోగ్యశ్రీ కి ఎలాంటి కంట్రిబ్యూషన్ లేదు అనే విషయాన్ని గమనంలోకి తీసుకొని కంట్రిబ్యూషన్ లేని వైద్యానికే కట్టుబడి పని చేస్తున్నధని వివరించారు. సమస్యల పరిష్కారం కోసం దశలవారిగా పోరాటాలు చేస్తున్నామన్నారు. మొదటి దశగా అన్ని ఎస్టీఓ, ఏపీపీఓ కారాయలయాల ఎదుట నవంబర్ 5,6 తేదీలలో ధర్నా చేయాలని, నవంబర్ 19 వ తేదీన అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నా చేయాలని టాప్రా పిలుపు నిచ్చిందన్నారు. సంఘం చేపట్టే కార్యక్రమాల్లో పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఠాగూర్ స్కూల్ లో దీపావళి వేడుకలు

నవతెలంగాణ-చిట్యాల

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణకేంద్రంలోని ఠాగూర్ విద్యాలయం లో దీపావళి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అమ్మాయిలు తెలుగుదనం ఉట్టిపడేలా సాంప్రదాయ దుస్తులను ధరించారు. పాఠశాల ఆవరణలో ప్రమిదలను వెలిగించి దీపావళి సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్ ఉపాధ్యాయులు ఆనందకుమార్, షేక్ షమీమ్, స్వప్న, జ్యోతి, రమాదేవి, జుబేదా, ధనలక్ష్మి, మాధవి, మౌనిక, ప్రసన్న, కీర్తి పాల్గొన్నారు.



పార్వతమ్మకు నివాళులర్పించిన ఐలూ యాదాద్రి జిల్లా అధ్యక్షులు

నవతెలంగాణ- చిట్యాల

చిట్యాల మండలంలోని ఏపూరు గ్రామంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ అసోసియేషన్ జిల్లా నాయకుడు గొలనుకొండ లింగయ్య తల్లి పార్వతమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించగా బుధవారం ఆమె దశదినకర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఐలు భువనగిరి జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకటరెడ్డి ఈ కార్యక్రమంలో అవును జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోలాటం మాస్టర్ కొండేటి భిక్షవమ్మకు పద్మమోహన అవార్డు

నవతెలంగాణ-మాడుగులపల్లి

నల్గొండ పల్లె సింగర్ కొండేటి భిక్షవమ్మ బుల్లితెర పెద్దపండుగలో పద్మమోహన అవార్డు అందుకున్నారు. మండలంలోని కేశవపురం గ్రామానికి చెందిన కొండేటి బిక్షవమ్మ పది సంవత్సరాల నుండి కోలాటం మాస్టర్ గా భజన మాస్టర్ గా ఎన్నో గ్రామాలలో కోలాటం నేర్పించింది. బిక్షవమ్మ కు తన స్వరం పాటలు వినిపించడం ద్వారా మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ అర్జున్ ఇచ్చిన అవకాశం తో లేగరా సాంబయ్య పాట ద్వారా తన పాటల ప్రస్థానం ప్రారంభించారు.ఆ పాట పెద్ద ఆదరణ రావడం తో తక్కువ సమయం లోనే సింగర్ మంగ్లీ కలిసి పాడే అవకాశం వచ్చింది. బోనాల సందర్భంగా రావుతల్లి రావుతల్లి ముత్యాలమ్మఅనే పాట పాడి గొప్ప పేరు రావడం తో అదే పాటకుగాను పద్మమోహన బుల్లి తెర అవార్డు లో భాగంగా 2024 సంవత్సరానికి గాను బెస్ట్ సింగర్ అవార్డు ను అందుకున్నారు. ఈ అవార్డు రావడం నా జీవితం లో గొప్ప సంతోషం ఇచ్చిందని, తనకు అన్ని విధాలుగా అండగా నిలబడిన కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. 25వ వార్డు చెందిన బైరోజు శ్రీనివాసచారికి రూ.52,000, సీహెచ్ మల్లారెడ్డికి రూ.35000 సీఎంఆర్ చెక్కులను బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత బంధువులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, వార్డు ఇన్చార్జి గోదాల జానకిరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సన్ షైన్ పాఠశాలలో ఘనంగా దీపావళి వేడుకలు

నవతెలంగాణ-చండూరు

దీపావళి పండుగ సందర్భంగా స్థానిక సన్ షైన్ పాఠశాలలో పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థినులు మట్టి ప్రమిదలతో దీపాలను వెలిగించి వాటి గొప్పతనాన్ని తెలియజేస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ దీపాలు వెలిగించడం ద్వారా చీకటిని తొలగించి ప్రజల జీవితాల్లో వెలుగు నింప వచ్చని అన్నారు. బాణసంచా కాల్చి సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోడి సుష్మ, ప్రిన్సిపాల్ రవికాంత్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గాంధీజీ ఫౌండేషన్ సేవలు అమోఘం

- **ఎస్సై వెంకన్నగౌడ్**

నవతెలంగాణ-చండూరు

గాంధీజీ ఫౌండేషన్ సేవలు అమోఘం అనీ ఎస్సై వెంకన్న గౌడ్ అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో దీపావళి పండుగను పురస్కరించుకొని రెండు రోజులు ముందుగానే బుధవారం స్థానిక గాంధీజీ పాఠశాలలో పదకొండవ నెల సందర్భంగా నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ కోడి శ్రీనివాసులు చండూరు మున్సిపాలిటీకి ఆదర్శవంతమైన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కోడి అరుణ, కోడి ప్రీతి, కోడి శృతి, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

టపాసుల వినియోగంలో జాగ్రత్తలు తప్పనిసరి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

దీపావళి పర్వదినం పురస్కరించుకొని, ప్రజలు టపాసుల వినియోగంలో జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని ఆలేరు ఎస్ఐ రజనీకర్ తెలిపారు. మండలకేంద్రంలో బుధవారం ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడారు. మండల, పట్టణ ప్రజలు పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. టపాసులు విక్రయించే దుకాణాల నిర్వాహకులు తప్పనిసరిగా పర్మిషన్ తీసుకొని, సేఫ్టీ ఓపెన్ ప్లేస్‌లో విక్రయించాలన్నారు.తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎక్కువ ఉన్న చోట టపాసులు కాల్చవద్దని తెలిపారు.టపాసులు పేల్చేటప్పుడు చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

'సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి'

నవతెలంగాణ-తిరుమలగిరి

సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ హరిప్రసాద్ అన్నారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కోసం క్షేత్రస్థాయిలో సర్వే చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు వారి ఆదేశాల మేరకు. సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను పకడ్బందీగా సేకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లాజర్,మున్సిపల్ కమీషనర్ బుచ్చిబాబు, ఎంపీఓ మారయ్య మరియు, ఎంపిఎస్ఓ, మాస్టర్ ట్రైనర్స్ సూపర్వైజర్‌లు పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో అన్నదానం

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ సమీపంలోని అశోక్ నగర్‌లో గల స్థానిక శనగల రాధాకృష్ణ మానస వికలాంగుల స్వచ్ఛంద సేవా సంస్థలో బుధవారం టిఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో బచ్చలకూరి తిరుపతి, మేరీలా పెద్ద కుమార్తె అలేఖ్య (స్వైలీ) జన్మదిన వేడుకలను మానసిక వికలాంగులు, అనాథ పిల్లల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుమార్తె పుట్టినరోజు వేడుకలు అనాథ పిల్లల మధ్య జరుపుకోవడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ వేడుకల పేరిట డబ్బు వృథా చేయకుండా పేదలకు సహాయం చేయాలన్నారు. అనాథాశ్రమంకు తప్పక తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి నాగరాజు, చదపంగు వెంకయ్య, పిడమర్తి వెంకటరమణ, అనాథ ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ప్రత్యేక అధికారి రాజకుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని జెడ్పీహెచ్ఎస్‌లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై మండల స్థాయి మాస్టర్ ట్రైనర్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శిక్షణ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు అన్ని అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే శిక్షణలోనే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరోజ పావని, ఎంపీడీఓ ఉమాదేవి, ఎంఈఓ తరి రాము, ఎంఎస్ఓ సైదానాయక్, పశు వైద్యాధికారి నాగార్జున్ రెడ్డి, ఏఓ సందీప్, ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ దీక్షిత్ కుమార్, కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది,సిఆర్పీలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మాస కల్యాణం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మాస కల్యాణం దేవాలయ ప్రధాన పూజారి జిగురు లక్ష్మీ నరసింహ మూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పల రమేష్, ధర్మకర్తలు కొండ వెంకన్న గౌడ్, బొప్పని యాదగిరి, చెన్న చంద్రశేఖర్, కందాల ప్రవీణ , మాజీ చైర్మెన్లు వీరవెల్లి రఘునాథ్ , కొండ జానయ్య గౌడ్, వీర్లపాటి జానయ్య, మంచుకొండ సోమయ్య , గోలి పద్మ పోతుల యాదగిరి, చందా కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-నకిరేకల్

బీజేపీ జాతీయ నాయకులు గోలి మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నకిరేకల్ మండలం నోముల గ్రామంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యానాల శ్రీనివాసరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి గునుగుంట్ల సాయన్న, మండల జనరల్ సెక్రెటరీ చనగాని రాములు, ఉపాధ్యక్షులు ఉప్పల నాగరాజు, భూత్ అధ్యక్షులు బాదిని యాదయ్య పెద్దులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓ అశోక్ రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-శాలిగౌరారం

నల్లగొండ జిల్లా ఆర్డీవోగా మండలంలోని మాదారం గ్రామానికి చెందిన అశోక్ రెడ్డి ఇటీవల బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా బుధవారం నల్లగొండలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ అశోక్ రెడ్డిని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, మాజీ ఎంపీటీసీ నోముల జనార్ధన్ కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ భూపతి అంజయ్య, మాజీ సర్పంచ్ లు అల్లి సైదులు, బొమ్మగాని రవి, కాంగ్రెస్ నాయకులు,కడారి అంజయ్య, మోగిళ్ళ శ్రీను, రాచకొండ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

బోరు మోటర్ దగ్ధం.. న్యాయం చేయండి

నవతెలంగాణ-తిరుమలగిరి

గుర్తు తెలియని వ్యక్తులతో బోరు మోటారు దగ్ధమైన సంఘటన మంగళవారం రాత్రి తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో చోటుచేసుకుంది. బాధితులు కారుపోతుల నరేష్ తెలిపిన వివరాల ప్రకారం తిరుమలగిరి మండలం తొండ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 103/ఆ 1/2,103/అ /1,106/ఓ/1 గల నెంబర్‌లో రెండు ఎకరాల 18 గుంటల భూమి కలదని ఆ భూమిలో ఉన్న బోరు మోటర్ ను మంగళవారం రాత్రి 12 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు మా బోర్, మోటార్ ను కాలబెట్టడం జరిగిందని అన్నారు. మోటార్ కాలబెట్టడం వల్ల ఒక లక్ష 80 వేల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని, మా పొలం చుట్టూ ఉన్న వారిపై అనుమానం ఉన్నదని వారిని విచారించి చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయగలరని స్థానిక ఎస్సై సురేష్‌ని కోరారు.

జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు తొండ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలం తొండ గ్రామ హై స్కూల్ విద్యార్థి సంకటి అరుణ్ కుమార్ తుంగతుర్తి హై స్కూల్లో నిర్వహించినటువంటి నియోజకవర్గస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 ఖోఖో పోటీలలో జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. సంకటి అరుణ్ కుమార్ తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు.ఈ ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు , మండల విద్యాధికారి ఐ శాంతయ్య, పిఈటి పోరెడ్డి వెంకన్న, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, వీరన్న,వెంకటి, సైదులు, రఘుపతి, రాజు,నాగయ్య తో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

సదర్ సమ్మేళనానికి మంత్రి కోమటిరెడ్డి విరాళం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల ఆవరణలో యాదవుల ఆధ్వర్యంలో నిర్వహించే సదర్ సమ్మేళనం కార్యక్రమం నిర్వహణ కోసం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ద్వారా బుధవారం నల్గొండలోని క్యాంపు కార్యాలయంలో రూ. లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లి సుభాష్ యాదవ్,గుండెబోయిన వెంకన్న యాదవ్, మద్ది శ్రీనివాస్ యాదవ్, కడారి కోటి, గోగుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో పదేండ్ల చీకటిని పారద్రోలి ప్రజలు వెలుగుల రేఖలను సృష్టించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రజాపాలనపై విషం చిమ్ముతున్న అజ్ఞానులకు జ్ఞానదీపం వెలగాలని లక్ష్మీదేవి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా మంత్రి కోరుకున్నారు.ఈ దీపావళి పండగ ప్రజల జీవితాల్లో వెలుగురేఖలను ఇనుమడింపచేయాలని ఆ భగవంతుడిని కోరుకున్నారు. చిన్నారులు టపాసులు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకొని వెలుగుల పండగను సంతోషాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

ఎనమరేటర్లకు శిక్షణ

నవతెలంగాణ-చిట్యాల

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 7 నుంచి కుటుంబ సర్వే లో భాగంగా సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ సర్వే లో పాల్గొనే చిట్యాల మండల రూరల్ పరిధిలో ఉన్న ఈబి వైస్ గా నియమించబడిన ఎనమరేటర్లకు సూపర్వైజర్లకు బుధవారం తాహసిల్దార్ కార్యాలయంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ వారికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్, తాహసిల్దార్ కృష్ణ నాయక్, ఎంపీడీవో ఎస్సీ జయలక్ష్మి, పగిడిమర్రి గిరిబాబు ఇతర సిబ్బంది తదితరు పాల్గొన్నారు

కోదండరామ్‌ను కలిసిన ఎంజీయూ వీసీ

నవ తెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఆచార్య కోదండరామ్‌ను బుధవారం ఎంజియు ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్. మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంజియూ స్థితిగతులను అభివృద్ధి ప్రణాళికలను ఆచార్య కోదండరామ్ కు వివరించారు. విద్యా రంగం నుండి చట్టసభల్లోకి అడుగిడిన నేపథ్యంలో ఉన్నత విద్య బలోపేతానికి వారి సహకారాన్ని అభ్యర్థించారు.

'హక్కులకు భంగం కల్గించవద్దు'

నవతెలంగాణ-మునగాల

సమాజంలో ఎవరి హక్కులకు భంగం కలిగించవద్దని మునగాల తాహసీల్దార్ వలిగొండ ఆంజనే యులు అన్నారు.మంగళవారం నర్సింహులగూడెం ఎస్సీ కమ్యూ నిటీ హాల్ లో పౌర హక్కుల దినో త్సవం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కు ల వివక్షత, అంటరానితనాన్ని న ర్మూలించాలని సూచించారు.అ న్ని కులాలు వర్గాల వారు సోదరి భావంతో మెలగాలన్నారు బడి గుడి అందరికి సమానమేనని హితవు పలికారు.ఈ కార్యక్రమం లో రెవిన్యూ ఇన్స్పెక్టర్ నారపర జు రామారావు,హెల్త్ అసి స్టెంట్, ఎస్సీ కాలనీ వాసులు, గ్రామ పెద్ద లు,అంగన్వాడి,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకోవాలి

- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో అష్టఐశ్వర్యాలు, సుఖసంతోషాలను, సరికొత్త వెలుగులతో ప్రకాశించాలని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలందరికీ పోలీసు శాఖ తరుపున దీపావళి పండుగ శుభాకాంక్షలు ఎస్పీశరత్ చంద్ర పవార్ తెలిపారు. బుధవారం జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ పండుగను సురక్షితంగా నిర్వహించుకోవాలని బాణాసంచాలు కాల్చే సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా చిన్నారులు పెద్దల సమక్షంలో బాణాసంచాలు కాల్చే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు.జిల్లా ప్రజలందరికీ పోలీసు శాఖ తరుపున దీపావళి పండుగ శుభాకాంక్షలు

బీసీ జనగణన సర్వే నుండి ఉపాధ్యాయులను మినహాయించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

నవంబర్ 6నుండి తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న బిసి జనగణన సర్వే నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని బంజారా ఉద్యోగుల తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ కోరారు.బుదవారం విలేఖరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఇతర విధులు అప్పగించరాదని చెప్పారు.ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువ వున్నదని అపవాదు వున్నదని మళ్ళీ ఉపాధ్యాయులను ఇతర విధులకు పంపిస్తే ప్రజలలో మరో అభిప్రాయం ఏర్పడుతుందని తెలిపారు.టీచర్లు సర్వే పనిలో వున్నారని పిల్లలను బడికి పంపకుండా తల్లిదండ్రులు ఆపివేసే ప్రమాదం వున్నదని అన్నారు.పాఠశాల సమయాల్లో కాకుండా ఇతర సమయాల్లో సర్వే చేసిన విద్యార్థుల తల్లిదండ్రుల్లో ప్రభుత్వ బడుల పట్ల మంచి అభిప్రాయాన్ని కోల్పోయే అవకాశం ఉందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో ఉపాధ్యాయులు కాకుండా అంగన్వాడి,ఆశ,హెల్త్, పంచాయితీ కార్యదర్శులు,ఏఈఓ, ఉపాధి హామీ, సమభావన సంఘాలలో పనిచేసే ఉద్యోగుల సేవలు ఉపయోగించుకుంటే బాగుంటుందని ఆయన చెప్పారు.ప్రభుత్వం స్పందించి ఆ దిశగా ఆలోచించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-పెన్ పహాడ్

ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ఏఎస్ఐ రాములు, హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, హెడ్ కానిస్టేబుల్ మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని అనంతారం గ్రామంలో సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై బుధవారం పోలీసు కళాబృందంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ రాములు మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై, సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దని, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దని, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని అన్నారు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దని, వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దని, ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్ శ్రీనివాస్, బాలకృష్ణ, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, నాగార్జున, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలి

నవతెలంగాణ నేరేడుచర్ల

ఉద్యోగ విరమణ అనంతరం ప్రతి ఒక్కరు సమాజ సేవలో భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి. ప్రకాష్,వైస్ చైర్మన్ సరిత అన్నారు.బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వర్క్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన వీరారెడ్డి కి నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో మాట్లాడారు.ప్రతి ఒక్క ఉద్యోగి అంకితభావంతో పని చేస్తే ప్రజల నుంచి మన్నలు పొందుతారని. వీరారెడ్డి గత 14 సంవత్సరాలుగా నేరేడుచర్ల గ్రామ పంచాయతీ,మున్సిపాల్టీ కి చేసిన సేవలను మరువలేనివి అన్నారు. అనంతరం వీరారెడ్డి కి పలువురు సిబ్బంది, ఉద్యోగులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి,కౌన్సిలర్స్, రణపంగ నాగయ్య, బానోత్ లలిత,వేమూరి నాగవేణి ,సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమ గుండ్ల నాగేష్,వార్డు అధికారులు, ఆర్పి లు,మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

బిజినెస్

ఎగిసిన బంగారం దిగుమతులు



- ఆరు నెలల్లో 27 బిలియన్లకు చేరిక
- ఆర్‌బీఐ వద్ద పెరిగిన నిల్వలు

ముంబయి : భారతదేశ బంగారం దిగుమతులు అమాంతం పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థంలో ఏకంగా 21.78 శాతం పెరిగి 27 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.23 లక్షల కోట్లు) విలువ చేసే పసిడి దిగుమతులు చోటు చేసుకున్నాయి. 2023-24లో ఇదే ఆరు నెలల కాలంలో 22.25 బిలియన్ల దిగుమతులు నమోదయ్యాయి. అమాంతం పెరిగిన దిగుమతులు భారత కరెంట్ ఖాతా లోటును మరింత పెంచనున్నాయి. గడిచిన ఆరు నెలల్లో వెండి దిగుమతులు కూడా భారీగానే 376.41 శాతం పెరిగి 2.3 బిలియన్లకు చేరాయి. 2023-24 ఇదే కాలంలో 480.65 మిలియన్ డాలర్ల దిగుమతుల చోటు చేసుకున్నాయి. పండుగల డిమాండ్ పసిడి, వెండి దిగుమతుల పెరుగుదలకు దోహదపడుతుందని పరిశ్రమల నిపుణుడు తెలిపారు.

దేశంలోని మొత్తం పసిడి దిగుమతుల్లో 40 శాతం వాటా స్విట్జర్లాండ్ నుంచి రావడం గమనార్హం. యుఎఇ నుంచి 16 శాతం, దక్షిణాఫ్రికా నుంచి 10 శాతం చొప్పున దిగుమతుల జరిగాయి. ప్రపంచంలో అత్యధిక బంగారం దిగుమతుల్లో చైనా అగ్రస్థానంలో ఉండగా.. భారత్ రెండో స్థానంలో ఉంది. బంగారం దిగుమతులు భారీగా పెరగడంతో 2024-25 ప్రథమార్థంలో భారత వాణిజ్య లోటు (ఎగమతులు, దిగుమతుల మధ్య వ్యత్యాసం) 137.44 బిలియన్ డాలర్లకు ఎగిసింది. గతేడాది ఇదే సమయంలో 119.24 బిలియన్ల లోటు చోటు చేసుకుంది. 2024 ఏప్రిల్-సెప్టెంబర్ కాలంలో అభరణాల ఎగుమతులు 10.89 శాతం తగ్గి 13.91 బిలియన్లుగా నమోదవడంతో.. ఈ రంగం వాణిజ్య లోటు 9.7 బిలియన్లకు పెరిగింది. బడ్జెట్‌లో బంగారం దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గించడంతో ఈ రంగం దిగుమతులు మరింత పెరిగాయి.

ఆర్‌బీఐ వద్ద 855 మెట్రిక్ టన్నుల పసిడి

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వద్ద బంగారం నిల్వలు భారీగా పెరిగాయి. 2024 మార్చి నుంచి సెప్టెంబర్ మధ్య బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషల్ సెటిల్‌మెంట్స్ నుంచి 102 టన్నుల బంగారాన్ని బదిలీ చేసుకుంది. దీంతో ఆర్‌బీఐ బంగారం నిల్వలు 855 మెట్రిక్ టన్నులకు చేరాయని ఆర్‌బీఐ తన నివేదికలో తెలిపింది. ఇందులో స్వదేశంలో 510.5 టన్నులు, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ వద్ద 324 మెట్రిక్ టన్నుల చొప్పున నిల్వ ఉంది. మరో 20.26 టన్నుల బంగారం డిపాజిట్ల రూపంలో తమ వద్ద ఉందని వెల్లడించింది. 2024 మార్చి ముగింపు నాటికి మొత్తం విదేశీ మారక నిల్వలలో బంగారం వాటా 8.15 శాతంగా ఉండగా.. సెప్టెంబర్ చివరి నాటికి దాదాపు 9.32 శాతానికి పెరిగింది.

కాస్ట్రోల్ ఇండియా ఎండీగా కేదార్ లేలే



హైదరాబాద్: ప్రముఖ లూబ్రికెంట్ తయారీదారు అయిన క్యాస్ట్రోల్ ఇండియా నూతన మేనేజింగ్ డైరెక్టర్‌గా కేదార్ లేలే నియమితులయ్యారు. నవంబర్ 1 నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారని ఆ కంపెనీ తెలిపింది. హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ (హెచ్‌యూఎల్)లో రెండు దశాబ్దాల సుదీర్ఘ కెరీర్ తర్వాత కేదార్ కాస్ట్రోల్‌లో చేరారు. హెచ్‌యూఎల్‌లో ఆయన చివరిగా కంపెనీకి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేశారు. దక్షిణాసియాలోని సేల్స్ అండ్ కస్టమర్ డెవ లప్‌మెంట్‌కు బాధ్యత వహించారు. సంస్థను వృద్ధిలో నడిపించడంలో అతని అపార అనుభవం తమ సంస్థకు కలిసి రానుందని కాస్ట్రోల్ ఇండియా లిమిటెడ్ ఛైర్మెన్ రాకేష్ మఖిజా పేర్కొన్నారు.

బ్యాంకింగ్, ఫార్మా షేర్లలో ఒత్తిడి

సెన్సెక్స్ 427 పాయింట్ల పతనం

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి కొనసాగుతోంది. బ్యాంకింగ్, ఫార్మా రంగాల్లో అమ్మకాల వెల్లువతో బుధవారం నష్టాలను చవి చూశాయి. సెన్సెక్స్ 80వేల దిగువకు పడిపోయింది. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూలతలకు తోడు దేశీయంగా ఎలాంటి సానుకూలతలు కానరాకపోవడంతో రోజంతా ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ఈ నేపథ్యంలో సెన్సెక్స్ 426.85 పాయింట్లు పతనమై 79,942.18కు పడిపోయింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 126 పాయింట్లు పతనమై 24,341 వద్ద ముగిసింది. ఉదయం నష్టాల్లో మొదలైన సూచీలు.. ఏ దశలోనూ కోలుకోలేదు. దాదాపు 2,787 షేర్లు లాభాల్లో కొనసాగగా.. 978 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో సిప్లా, శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ట్రెంట్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ సూచీలు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, టాటా కన్స్యూమర్, హీరో మోటోకార్ప్, బ్రిటానియా ఇండస్ట్రీస్, మారుతీ సుజుకీ లాభపడ్డాయి. ఎఫ్ఎంసీజీ, క్యాపిటల్ గూడ్స్, మీడియా రంగాలు వరుసగా 0.5 నుంచి 2 శాతం పెరిగాయి. బ్యాంక్, ఫార్మా, ఐటీ ఒకశాతం వరకు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ యథాతథంగా ముగియగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1.5 శాతం పెరిగింది.


అమృతాంజన్ కార్యకలపాల విస్తరణ

హైదరాబాద్ : హెల్త్‌కేర్ అండ్ వెల్‌నెస్ రంగంలోని అమృతాంజన్ హెల్త్‌కేర్ తమ కార్యకలాపాలను విస్తరిస్తున్నట్టు ప్రకటించింది. విజయవాడలో తమ మొదటి ఫిజికల్ స్టోర్ 'వరల్డ్ ఆఫ్ అమృతాంజన్'ని ప్రారంభిస్తున్నట్టు ప్రకటించింది. ఈ కొత్త స్టోర్ కంపెనీ విస్తరణలో మరో ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని ఆ కంపెనీ ఛైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) ఎస్ శంభు ప్రసాద్ తెలిపారు. ఇది తమ వినియోగదారులకు తమ నమ్మకమైన శ్రేణీ ఉత్పత్తులను తీసుకురావాలనే నిబద్ధతను ప్రదర్శిస్తుందన్నారు. ఇతర వ్యూహాత్మక ప్రదేశాలలోనూ కొత్త స్టోర్‌లను ప్రారంభించే యోచనలో ఉన్నామన్నారు.

అమేజాన్ ఫ్రెష్ లో దీపావళి సూపర్ వేల్యూ డేస్

బెంగళూరు: దీపాల పండగ నేపథ్యంలో, అమేజాన్ ఫ్రెష్ 1 నుండి 7 నవంబర్ 2024 వరకు ఫెస్టివ్ సూపర్ వేల్యూ డేస్ని అందిస్తోంది. వివిధ ఆదాలతో గొప్ప డీల్స్ అందిస్తోంది. సంప్రదాయబద్ధమైన మిఠాయిలు, తాజా పండ్లు, కూరగాయలు, స్నాక్స్, పానియాలు, మిఠాయిలు, నిత్యావసరాలు సహా విస్తృత శ్రేణి ఉత్పత్తులపై 45% వరకు తగ్గింపును అందిస్తోంది. సమయానికి సౌకర్యవంతమైన ఇంట ముంగిట డెలివరీలతో ఆశీర్వాద్ బికాజీ, పార్లే, దావత్, టాటా సంపన్, డెట్టాల్ వంటి నమ్మకమైన బ్రాండ్స్ కోసం అమేజాన్ ఫ్రెష్‌పై షాపింగ్ చేసి సులభంగా సంబరాలు చేసుకోవచ్చు. ప్రైమ్ సభ్యులు అమేజాన్ ఫ్రెష్ ఫెస్టివ్ సూపర్ వేల్యూ డేస్తో అతుల్యమైన ఆదాల ప్రయోజనాలను అత్యధికంగా పొందవచ్చు. ఇప్పటికే ప్రైమ్ కస్టమర్లగా ఉన్న వారు 45% వరకు తగ్గింపును, ఫ్లాట్ రూ.300 క్యాష్ బాక్ను, ఉచిత డెలివరీలు, పండ్లు, కూరగాయలపై అదనంగా రూ.50 క్యాష్ బాక్ 1 నుండి 3 నవంబర్ వరకు పొందవచ్చు.

రైతులకు గోద్రెజ్ రాషిన్బాన్ భరోసా



హైదరాబాద్: మిరప మొక్కలో కీలకమైన ఆర్థిక భాగమైనందున, మిరప సాగులో పువ్వులు విజయానికి అత్యంత కీలకం. ఈ కీలకమైన వాస్తవాన్ని గుర్తించి, ఈ కీలకమైన మొక్కల నిర్మాణాలను రక్షించే శాస్త్రీయ పరిష్కారాలను రైతులు స్వీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పూత సమయం అంటే రాషిన్బాన్ సమయం అని జీఏవీఎల్, క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ - సీఈఓ ఎన్ కె రాజవేలు పేర్కొన్నారు. పురుగుమందుల అశాస్త్రీయ కలయికలు పంటలను, పర్యావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ఇది పంట దిగుబడిని ప్రభావితం చేయడమే కాకుండా వారి పొలాల సున్నితమైన పర్యావరణ సమతుల్యతను కూడా దెబ్బతీస్తుంది. ఈ సమస్యలను రాషినా ్బన్ పరిష్కరిస్తుంది. పంట నాటిన 45-75 రోజుల వద్ద రాషిన్బన్ ఉపయోగించినప్పుడు, సమర్థవంతమైన పరిష్కారాన్ని అందిస్తుంది. ఇది ఒక సారి వినియోగిస్తేనే తామర పురుగు (త్రిప్స్), లెపిడోప్టెరాన్స్, పచ్చ దోమ (హాప్పర్స్), నల్లి (మైట్స్)తో సహా అనేక రకాల కీటకాలను నాశనం చేస్తుంది.

మెరిల్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రధాని

అహ్మదాబాద్ : గ్లోబల్ మెడ్‌టెక్ కంపెనీ మెరిల్ పీఎల్ఐ పథకం కింద ఏర్పాటు చేసిన అధునాతన తయారీ కేంద్రాన్ని ప్రధాని నరేంద్ర మోడీ వర్చ్యువల్‌గా ప్రారంభించారు. వాపిలోని మెరిల్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ ప్రారంభోత్సవానికి ప్రధాని సహా ఆ రాష్ట్ర సిఎం భూపేందర్‌భాయ్ పటేల్ హాజరయ్యారని ఆ కంపెనీ తెలిపింది. భారత్‌లో ఇప్పటి వరకు రూ.1,400 కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టామని మెరిల్ తెలిపింది.

హారిస్ వైపే భారతీయ అమెరికన్ల మొగ్గు

- 2020తో పోలిస్తే తగ్గిన మద్దతు
- తాజా సర్వేలో వెల్లడి



వాషింగ్టన్ : డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్‌వైపే భారతీయ అమెరికన్లు మొగ్గు చూపుతున్నారని తాజా సర్వేలో వెల్లడైంది. 61 శాతం మంది హారిస్‌కే ఓటు వేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. 31 శాతం మంది ట్రంప్‌కు మద్దతిస్తున్నారు. యుగవ్‌తో కలిసి కార్నేజ్ ఎండోమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ పీస్ నిర్వహించిన ఇండియన్ అమెరికన్ యాటిట్యూడ్స్ సర్వే (ఐఎఎఎస్) 2024లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఈ సర్వే వివరాలను సోమవారం ప్రచురించారు. అయితే డెమోక్రాట్లకు ఆందోళన కలిగించే అంశాలు కూడా కొన్ని వున్నాయి.

2020తో పోలిస్తే డెమోక్రటిక్ అభ్యర్థికి భారతీయ అమెరికన్ల మద్దతు కొంచెం తగ్గిందనే చెప్పాల్సి వస్తుందని సర్వే పేర్కొంటోంది. ఆనాడు 68శాతం మంది జో బైడెన్‌కు మద్దతిచ్చారు. ఇప్పుడు డెమోక్రటిక్ పార్టీకి మద్దతు 61 శాతానికి పడిపోయింది. అలాగే నాలుగేళ్ళ నాడు ట్రంప్‌కు 22 శాతమే మద్దతు రాగా, ఇప్పుడు అది 31 శాతానికి పెరిగింది. తాము డెమోక్రాట్లమని చెప్పుకునే ఇండియన్ అమెరికన్స్ సంఖ్య కూడా 56 శాతం నండి 47 శాతానికి క్షీణించింది. అలాగే డెమోక్రాట్లవైపు మొగ్గుచూపే వారి సంఖ్య కూడా 66 శాతం నుండి 57 శాతానికి పడిపోయింది.

40 ఏళ్లలోపు వయస్సు వున్న ఇండియన్ అమెరికన్ పురుషుల్లో 48 శాతం మంది ట్రంప్‌తో వున్నారు. హారిస్ వైపు 44 శాతం మందే వున్నారు. అమెరికా ఎన్నికల చరిత్రలో రిపబ్లికన్ అభ్యర్థికి యువ భారతీయ పురుషులు మద్దతు పెరగడం ఇదే మొట్టమొదటిసారి. భారత్‌లో జన్మించి, అమెరికాలో స్థిరపడిన వారితో పోల్చుకుంటే అమెరికాలో జన్మించిన భారతీయ సంతతి వర్గాల్లో కూడా ట్రంప్‌కే మద్దతు ఎక్కువగా వుంది.

ఇండియన్ అమెరికన్ ఓటర్లలో దేశ ఆర్థిక పరిస్థితుల పట్ల ఆందోళనల తర్వాత రెండో ప్రధానమైన అంశంగా అబార్షన్ హక్కులు వుంది. డెమోక్రటిక్ పార్టీ కీలక ప్రచారంశం కూడా ఇదే. ట్రంప్‌కు వున్న మద్దతుతో పోల్చుకుంటే అన్ని వయస్సుల మహిళా ఓటర్లు కూడా హారిస్ వైపే మొగ్గు చూపుతున్నారని సర్వే వెల్లడిస్తోంది. అలాగే పురుషుల్లో కూడా ఈ చీలిక కనిపిస్తోంది. వృద్ధులైన ఓటర్లు హారిస్‌కే మద్దతిస్తున్నారు. నాలుగేళ్ళనాటితో పోల్చుకుంటే దేశీ ఓటర్లు కూడా ఎక్కువమంది వామపక్షం వైపు మొగ్గు చూపుతున్నారు.

జాన్స్ హాప్కిన్స్ యూనివర్శిటీకి చెందిన దేవేష్ కపూర్, కార్నేజ్ ఎండోమెంట్‌కి చెందిన మిలాన్ వైష్ణవ్, అమెరికన్ యూనివర్శిటీకి చెందిన సుమిత్రా బదరినాథన్‌లు ఈ సర్వే నిర్వహించారు. సెప్టెంబరు రెండో వారం నుండి అక్టోబరు రెండో వారం వరకు 714 మంది ఇండియన్ అమెరికన్‌లను వీరు సర్వే చేశారు. 2020లో కూడా ఇదే రీతిలో సర్వే జరిగింది. ఇండియన్ అమెరికన్స్‌లో రాజకీయ, సామాజిక వైఖరులను పరిశీలించే రీతిలో జరిగిన మొట్టమొదటి సర్వే అది. హారిస్‌కు మద్దతిస్తున్న వారిలో మొదటి స్థానంలో ఆఫ్రికన్ అమెరికన్స్ వున్నారు. వీరు 77 శాతంగా వున్నారు. ఆ తర్వాత ఇండియన్ అమెరికన్స్ 61 శాతంగా వున్నారు. 58 శాతం మంది హిస్పానిక్స్, 41 శాతంమంది శ్వేత జాతీయల మద్దతు హారిస్‌కు వుంది. అలాగే వామపక్ష భావజాలం వైపు మొగ్గు చూపుతున్న వారిలో హారిస్‌కు మద్దతిచ్చే వారి సంఖ్య 47 నుండి 55 శాతానికి పెరిగింది.

దేశవ్యాప్తంగా 52లక్షల మంది భారతీయ మూలాలు కలిగిన వారు అమెరికాలో వున్నారు. వారిలో 26లక్షల మంది అమెరికన్ పౌరులు గానే సర్వే అంచనా వేసింది. అమెరికాలో రెండో అతిపెద్ద వలస సమూహంగా ఇండియన్ అమెరికన్స్ వున్నారు. మొదటి స్థానం మెక్సికన్ అమెరికన్స్. ఈ నేపథ్యంలో ఇండియన్ అమెరికన్స్ కీలకమైన ఓటింగ్ సమూహంగా మారారు. వీరిలో 96శాతంమంది ఓటర్లే. వారి ప్రధాన ఆదాయం వార్షికంగా 1,53,000 డాలర్లుగా వుంది. అంటే జాతీయ సగటుకన్నా రెట్టింపు అని సర్వే పేర్కొంది. వారి రాజకీయ ప్రభావం కూడా పరిగణనలోకి తీసకునే రీతిలోనే వుంది. హారిస్ నామినేషన్ సమయంలో ఆ అంశం బాగా కనిపించింది. ఆర్థిక, వ్యాపార, విద్యా, వైద్య రంగాల్లో కూడా వీరు వుండడంతో ప్రజా జీవనంలో వారి ప్రాబల్యం ఎక్కువగానే వుంది. పైగా డోలాయమానం అధికంగా వుండే రాష్ట్రాల్లో వీరు ప్రధానంగా వుండడం మరో కీలకాంశం.

భారత్‌లో ప్రమాదకరమైన, కష్టతరమైన ఆర్థిక పరిస్థితి : జైరాం రమేష్

న్యూఢిల్లీ : భారత్ చాలా సంవత్సరాలుగా అత్యంత ప్రమాదకరమైన, కష్టతరమైన ఆర్థిక పరిస్థితిలో ఉందని కాంగ్రెస్ పేర్కొంది. వేతనాల్లో అనిశ్చితి, ద్రవ్యోల్బణం మరియు అసమానతలు దేశంలో వినియోగ వృద్ధిని దెబ్బతీస్తున్నాయని తెలిపింది. ఈ చెక్‌పాయింట్లను సీరియస్‌గా తీసుకోకుంటే రాబోయే సంవత్సరాలలో వృద్ధిని అడ్డుకుంటాయని కాంగ్రెస్ కమ్యూనికేషన్ ప్రతినిధి జైరాం రమేష్ పేర్కొన్నారు.

గత మూడు దశాబ్దాలుగా భారతదేశ వృద్ధి వినియోగ వృద్ధిలో పెరుగుదల ఉందని, కోట్లాది కుటుంబాలు పేదరికాన్ని అధిగమించి మధ్యతరగతిలోకి ప్రవేశించారని అన్నారు. కొత్తగా ఉత్పత్తులను కొనుగోలు చేయగలరు, ఆస్తులను పొందగలరు అని అన్నారు. ఇది ఆర్థిక వృద్ధికి నిదర్శనమని, వేగంగా అభివృద్ధి చెందుతున్న, దాని లాభాలను విస్తృతంగా పంపిణీ చేస్తుందని చెప్పారు.

అయితే గత పదేళ్లలో, భారతదేశ వినియోగ కథ ఇప్పుడు తిరోగమనంలో ఉందని, భారత ఆర్థికవ్యవస్థకు అతిపెద్ద అడ్డంకులుగా మారాయని అన్నారు. భారతదేశంలో మధ్యతరగతి కుచించుకు పోతుందని అన్నారు. ఆర్థిక వృద్ధి క్షీణించడానికి వేతనాల్లో స్తబ్దత, అధిక ద్రవ్యోల్బణం, ఆర్థిక అసమానతలని పేర్కొన్నారు. ఇటీవల విడుదల చేసిన పరిశ్రమల వార్షిక అధ్యయనం (ఎఎస్ఐ) 2022-2023 ప్రభుత్వ అధికారిక గణాంకాలతో పాటు పలు సర్వేలు పేర్కొంటున్నాయని అన్నారు. కార్మికులు పది సంవత్సరాల క్రితం కంటే ఈ రోజు తక్కువ కొనుగోలు చేయగలుగుతున్నారని స్పష్టమైన ఆధారాలు చూపుతున్నాయని అన్నారు.

ఈ వేతనాల్లో స్తబ్దత భారత్‌లోని కార్మికుల ఉత్పాదకత క్షీణతకు కారణం కావచ్చు. కార్మిక ఉత్పాదకత పడిపోవడం, నిజమైన వేతనాలు స్తబ్ధుగా ఉండటంతో కుటుంబాల వినియోగానికి అతి తక్కువ ఆదాయన్ని వెచ్చిస్తారని అన్నారు.

2015లో ఓ సాధారణ వ్యక్తి రూ.100ను కొనుగోళ్లకు వెచ్చిస్తే.. దానిలో 18 శాతం పరిశ్రమల యజమానికి చెల్లించేవాడు. కానీ నేడు. అదే యజమానికి లాభాలలో రూ.36 చెల్లిస్తున్నాడని అన్నారు. వస్తువుల మరియు సేవల ధరల్లో తీవ్రమైన పెరుగుదల కొనుగోళ్లను పెంచే సామాన్యుని సామర్థ్యాన్ని, ప్రత్యేకించి స్తబ్ధుగా ఉన్న వేతనాలను తగ్గించిందని అన్నారు.

ఆర్థిక వృద్ధికి ప్రధాన సూచిక అయిన గ్రామీణ ప్రాంతాల్లో ద్విచక్రవాహనాల అమ్మకాలు 2018తో పోలిస్తే తక్కువగానే ఉన్నాయని అన్నారు.



దీపావళికి పటాకులు పేల్చొద్దు : అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ : ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దీపావళి పండుగకి పటాకులు పేల్చవద్దని ఢిల్లీవాసులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. 'దీపావళి అంటేనే వెలుగుల పండుగ. అయితే ఈ పండుగరోజున బాణాసంచా కాల్చితే ఏర్పడే కాలుష్యం వల్ల ఢిల్లీవాసులు, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఈ ఆంక్షలు కేవలం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ప్రయత్నంలో భాగమే. కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని పటాకులు పేల్చకూడదని సుప్రీంకోర్టు, హైకోర్టు కూడా చెబుతున్నాయి. ఇది వెలుగుల పండగే కానీ. పటాకుల్ని కాల్చి కాలుష్యాన్ని పెంచే పండగ కాదు. పటాకులు కాల్చడం వల్ల మనకెవరికీ మేలు జరగదు. మన కోసం, మన కుటుంబం కోసం... మనం ఏం చేస్తున్నాం అన్నది ఆలోచించాలి. ఏ కాలుష్యం వచ్చినా.. మన పిల్లలు బాధపడతారు. ఇక్కడ హిందూ ముస్లిం అనే తేడా లేదు. ప్రతి ఒక్కరి జీవితం ముఖ్యమే' అని ఆయన అన్నారు.

ఫ్రెంచ్ రాయబారి ఫోన్ దొంగతనం

- నలుగురు అరెస్టు

న్యూఢిల్లీ : ఫ్రెంచ్ రాయబారి డాక్టర్ థియరీ మౌథౌ మొబైల్ ఫోన్ దొంగిలించిన కేసులో నలుగురు వ్యక్తులను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. భారత్ పర్యటనకు వచ్చిన డాక్టర్ మౌథౌ, అతని భార్య ఈ నెల 20న ఢిల్లీలోని చాందినీ చౌక్ ప్రాంతంలో జైన్ మందిర్ సమీపంలో దీపావళి మార్కెట్‌ను పరిశీలిస్తున్న సమయంలో మొబైల్ ఫోన్‌ను దొంగిలించారు. కాగా, తన ఫోన్ పోగొట్టుకున్నట్లు డాక్టర్ మౌథౌ ఇ- ఫిర్యాదు దాఖలు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు... ఆ ప్రాంతంలోని సిసిటీవీ ఫుటేజీ సహాయంతో నలుగురుగురు నిందితులను గుర్తించి అరెస్టు చేశారు. నిందితులనుంచి దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఢిల్లీ పోలీసులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

పాలస్తీనియన్ల నిర్మూలన కోసం ఇజ్రాయిల్ యత్నం

- ఐరాస ప్రత్యేక ప్రతినిధి ఫ్రాన్సెస్కా

ఐరాస : తమ భూభాగం నుండి పాలస్తీనియన్ల నిర్మూలన కోసం ఇజ్రాయిల్ యత్నిస్తోందని ఐరాస ప్రత్యేక ప్రతినిధి ఫ్రాన్సెస్కా అల్బనీస్ పేర్కొన్నారు. గాజాలో ఇజ్రాయిల్ మారణహోమం చేస్తోందని పునరుద్ఘాటించా రు.ఆమె మంగళవారం మీడియాతో మాట్లాడా రు. "ఈ రోజు, పాలస్తీనియన్ల మారణహోమం ముగింపుకు మార్గంగా కనిపిస్తోంది. పాలస్తీనియన్లను, వారి గుర్తింపును భూమి నుండి పూర్తిగా తుడిచిపెట్టడం లేదా నిర్మూలించడం ఇజ్రాయిల్ చట్టవిరుద్ధంగా, బహిరంగంగా కోరుకుంటోంది" అని అన్నారు. గాజాలో ప్రజలకు సాయమందించే ఐక్యరాజ్య సమితి ప్రధాన సంస్థ కార్యకలాపా లకు ముప్పు వాటిల్లేలా ఇజ్రాయిల్ సోమ వారం రెండు చట్టాలను ఆమోదించిన సంగతి తెలిసిందే. మొదటి చట్టం ప్రకారం పాలస్తీనా శరణార్థుల కోసం పనిచేసే ఐరాస సంస్థ యుఎన్ఆర్‌డబ్ల్యుఎపై నిషేధం విధించారు.ఇజ్రాయిల్ భూభాగంలో ఎలాంటి చర్యలు లేదా సేవలు నిర్వహించరాదు. రెండో చట్టం కింద దానితో దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకోవాల్సి వుంటుంది. గాజాపై ఇజ్రాయిల్ మారణహోమంలో ఇప్పటివరకు 43,050 మంది మరణించారు. లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు.

2013 భూ సేకరణ చట్ట ప్రకారం కూలీలకూ పరిహారమివ్వాలి

నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరేట్ ఎదుట సీపీఐ(ఎం) ధర్నా



నవతెలంగాణ-జహీరాబాద్

నిమ్జ్ భూ బాధితులందరికీ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని, దీన్ని కూలీలకు వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని ఆర్డీవో, నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో, పరిపాలనా అధికారి వంశీకృష్ణ, నిమ్జ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.రాంచందర్ మాట్లాడుతూ.. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న కూలీలందరికీ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నిమ్జ్ పరిధిలో పునరావాసం కల్పించాలన్నారు. కూలీలకు న్యాయం చేయాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి పలు దఫాలుగా విన్నవించినా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టులో కేసులు వేయగా.. కూలీలకు పునరావాసం కల్పించాలని కోర్టు ఆదేశాలివ్వగా, దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా అంగీకరించిందన్నారు. కాగా ప్రస్తుతం పరిశ్రమలు పెట్టడానికి చురుకుగా ప్రయత్నాలు జరుగుతు న్నాయని.. కోర్టు ఆదేశాల ప్రకారం ముందు కూలీలకు పునరావాసం కల్పించిన తర్వాతనే పరిశ్రమలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మాదిరిగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కూలీలకు వ్యతిరేకంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దన్నారు. వెంటనే దరఖాస్తులను పరిశీలించి న్యాయం చేయాలని, లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం. శంకర్, మనోహర్, జయమ్మ, బలప్ప,

వజ్రాల వ్యాపారి సావ్జీ ఇంట్లో పెండ్లికి ప్రధాని మోడీ



అహ్మదాబాద్ : గుజరాత్ వజ్రాల వ్యాపారి ఇంట్లో జరిగిన వివాహ వేడుకకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. దీపావళి సమయంలో తమ వద్ద పని చేసే ఉద్యోగులకు భారీగా కానుకలు ఇచ్చే వజ్రాల వ్యాపారి సావ్జీ ధోలాకియా కుమారుడు ద్రవ్య ధోలాకియా వివాహం ఇటీవల జరిగింది. ప్రత్యేక హెలికాప్టర్‌లో ప్రధాని మోడీ వెళ్లి వధూవరులను ఆశీర్వదించారు. ద్రవ్య, జాన్వి వివాహ బంధంతో ఒక్కటైన సందర్భంగా ప్రధాని హాజరుకావడం గొప్ప ఆశీర్వాదంగా భావిస్తున్నాం' అని సావ్జీ ఒక వీడియోను పోస్టు చేశారు. గుజరాత్‌లోని అమ్రేలి జిల్లా దుధాలా గ్రామంలో 1962 ఏప్రిల్ 12న ఓ రైతు కుటుంబంలో జన్మించిన సావ్జీ ధోలాకియా

చిన్నప్పటి నుంచి చదువు అంతంత మాత్రమే. అందుకే 13 ఏళ్ల వయసులో 4వ తరగతితోనే చదువు ఆపేశారు. తన మేనమామ దగ్గర వజ్రాల పాలిషింగ్ వర్క్ నేర్చుకున్న ఆయన.. వజ్రాల వ్యాపారం మొదలుపెట్టారు. 1992లో ముంబయిలో శ్రీ హరికష్ణ ఎక్స్‌పోర్ట్స్ పేరుతో వజ్రాల ఎగుమతులను కూడా ప్రారంభించారు. ఆ తర్వాత వెనక్కి చూసుకునే అవసరం రాలేదు. ఏటా సిబ్బంది కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కానుకలు అందిస్తూ ఆయన విశేష ప్రాచుర్యం చూరగొన్న సంగతి తెలిసిందే. ఆయన సేవలకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం అందజేసింది.

సల్మాన్‌కు మళ్లీ బెదిరింపులు

- రూ.2 కోట్లు ఇవ్వకపోతే చంపేస్తామంటూ హెచ్చరిక



ముంబయి: బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌కు వరుస బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా గుర్తుతెలియని ఓ వ్యక్తి నుంచి ముంబయి ట్రాఫిక్ కంట్రోల్ రూమ్‌కు సందేశం వచ్చింది. రూ.రెండు కోట్లు చెల్లించకపోతే.. సల్మాన్‌ను చంపేస్తామని బెదిరించినట్లు పోలీసులు బుధవారం తెలిపారు. దీనికి సంబంధించి గుర్తుతెలియని వ్యక్తిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇదే తరహాలో ముంబయి ట్రాఫిక్ పోలీసులకు ఇటీవల ఓ ఆగంతకుడి నుంచి సందేశం వచ్చిన విషయం తెలిసిందే. 'ఈ బెదిరింపులను తేలిగ్గా తీసుకోవద్దు. సల్మాన్‌ఖాన్ ప్రాణాలతో ఉండాలన్నా.. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో శత్రుత్వాన్ని ముగించుకోవాలన్నా ఆయన రూ.5 కోట్లు చెల్లించాలి. ఈ డబ్బులు ఇవ్వకపోతే మాజీ ఎమ్మెల్యే సిద్ధిఖీ (ఇటీవల హత్యకు గురైన) కంటే దారుణమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుంది' అని అగంతకులు పంపిన సందేశంలో బెదిరించారు. అనంతరం అతడు మరో సందేశం పంపించాడు. 'నేను కావాలని బెదిరింపులకు పాల్పడలేదు. అనుకోకుండా జరిగిపోయింది. క్షమించండి" అని పేర్కొన్నాడు. దీనిని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు పలు బందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. ఝార్ఖండ్ పోలీసుల సాయంతో జంషెడ్‌పూర్ చెందిన ఓ కూరగాయల వ్యాపారి ఇదంతా చేసినట్లు గుర్తించి అతన్ని అదుపులోకి తీసుకున్నారు.

కాగా కృష్ణజింకలను వేటాడిన కేసు నేపథ్యంలో ఇప్పటికే పలుమార్లు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి సల్మాన్‌ఖాన్‌కు బెదిరింపులు ఎదురయ్యాయి. ఆయన స్నేహితుడు, ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ ఇటీవల దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే.

ట్రుడోకు మిత్రపక్షం నుంచి ఎదురుదెబ్బ

- ప్రతిపక్షంతో జట్టుకట్టిన క్యూబెక్ పార్టీ



ఒట్టావా : కెనడా పార్లమెంటు ఎన్నికలకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడోకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సంకీర్ణ ప్రభుత్వంలోని భాగస్వామ్యపక్షం నుంచి ట్రూడోకు వ్యతిరేకత ఎదురైంది. తాజాగా క్యూబెక్ పార్టీ ప్రతిపక్షంతో జట్టుకట్టింది. ఈ మేరకు స్థానిక మీడియా కథనాలు వెలువరించింది. వృద్ధుల భద్రత కోసం తాము చేసిన సూచనలను ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని క్యూబెక్ పార్టీ ఆరోపిస్తోంది. దీంతో ప్రభుత్వానికి తమ మద్దతును ఉపసంహరించుకుంటున్నామని ప్రకటించింది. ప్రజల సంక్షేమం కోసమే ప్రతిపక్షంతో కలిసి పనిచేస్తామని తెలిపింది. 'వద్ధుల భద్రత కోసం వారికి చెల్లింపులను పెంచాలనే డిమాండ్‌ను ట్రూడో ప్రభుత్వానికి ప్రతిపాదించాం. దానికి గడువు కూడా విధించాం. కానీ, దాన్ని నెరవేర్చడంలో విఫలమైంది' అని క్యూబెక్ పార్టీ నేత ఒకరు పేర్కొన్నారు. కెనడా పార్లమెంట్‌లో 338 స్థానాలు ఉండగా.. ట్రూడో లిబరల్ పార్టీకి 153 మంది సభ్యులు ఉన్నారు. ప్రధాని మిత్రపక్షాల మద్దతుతో ఇన్నాళ్లు ప్రభుత్వాన్ని నెట్టుకొచ్చారు. అయితే.. ఆయన తీరుపై స్వపక్షంలోనే అసంతప్తి వ్యక్తమవుతోంది. ట్రూడో రాజీనామా చేయాలంటూ 24 మంది లిబరల్ సభ్యులు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మైనార్టీలో ఉన్న ప్రభుత్వానికి భాగస్వామ్య పక్షమైన క్యూబెక్ పార్టీ తీసుకున్న నిర్ణయం మరింత సవాలుగా మారింది.

ఏపీ భవన్ రీ డెవలప్‌మెంట్ డిజైన్లకు టెండర్లు ఆహ్వానం

- నవంబరు 28లోపు ప్రతిపాదనలు సమర్పించాలని నోటిఫికేషన్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీలో నూతన ఏపీ భవన్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధమైంది. 'రీ డెవలప్‌మెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ భవన్' పేరుతో డిజైన్లకు రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పిలిచింది. ఈ మేరకు రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్ర విభజన తరువాత ఢిల్లీ ఎపి భవన్ విభజన చేశారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు రెండు రాష్ట్రాల అధికారులు చర్చించి భవన్ విభజన ఖరారు చేశారు. రెండు రాష్ట్రాల అధికారుల ప్రతిపాదనకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఉన్న భవనాలను రెండు రాష్ట్రాలు వినియోగించుకుంటున్నాయి. కొత్త భవన్ నిర్మాణం చేపట్టాల్సి రావడంతో డిజైన్ల ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టింది. ప్రస్తుతం గోదావరి, స్వర్ణముఖి బ్లాక్, నర్సింగ్ హాస్టల్, పటౌడి హౌస్ మూడు చోట్ల నిర్మాణానికి డిజైన్లు ఆహ్వానించింది. మూడు ప్రదేశాల్లో కలిపి మొత్తం 11.53 ఎకరాల్లో ఎపి భవన్ నిర్మాణానికి డిజైన్లు కోరింది. ఆసక్తి ఉన్న గుత్తేదారులు తమ 'ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంట్రస్ట్'ను సంబంధిత వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని నోటిఫికేషన్ ఇచ్చింది. నవంబరు 28లోపు ప్రతిపాదనలు సమర్పించాలని నోటిఫికేషన్‌లో రహదారులు, భవనాలశాఖ విజయవాడ సర్కిల్ ఎస్ఈ స్పష్టం చేసింది.

ఢిల్లీలో దిగజారిన వాయుకాలుష్యం

న్యూఢిల్లీ : ఢిల్లీలో గాలి నాణ్యత పడిపోయింది. బుధవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ఎక్యూఐ 300 పైనే నమోదైనట్లు కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. ఇక ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో ఆనంద్ విహార్‌లో 351, బవానాలో 319, అశోక్ విహార్ ప్రాంతంలో 351, వాజీపూర్‌లో 327గా ఎక్యూఐ నమోదైంది. అయా నగర్‌లో 290 వద్ద ఎక్యూఐ నమోదైంది. గాలి నాణ్యతలు పడిపోవడంతో ఢిల్లీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

1400 మంది ఉద్యోగులపై వీసా వేటు

వాషింగ్టన్ : డిజిటల్ చెల్లింపుల సంస్థ 'వీసా' ఈఏడాది చివరినాటికి 1400 మంది ఉద్యోగులను, కాంట్రాక్టర్లను తొలగించాలని యోచిస్తోంది. అంతర్జాతీయ వ్యాపార క్రమబద్ధీకరణలో భాగంగా తొలగింపులు చేపడుతున్నట్లు మంగళవారం వాల్‌స్ట్రీట్ జర్నల్‌లో పేర్కొంది. సాంకేతిక స్థానంలో దాదాపు వెయ్యికిపైగా కోతలు ఉండే అవకాశం ఉందని సంబంధిత వ్యక్తి పేర్కొన్నట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. ఇతర తొలగింపులు వీసా వ్యాపార అమ్మకాలు మరియు భాగస్వామ్య ఉద్యోగులపై ఉండనున్నట్లు నివేదిక తెలిపింది. గతేడాది ఆర్థిక సవంత్సరం చివరలో వీసా 28,800 మంది ఉద్యోగులను నియమించుకుంది.